జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి మంగళవారం 18 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :28 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# లక్షల్లో గల్లంతు

ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసిన ఎన్నికల యంత్రాంగం

రంగారెడ్డి జిల్లాలో ఓటర్లు 24,12,652

గల్లంతైన ఓట్లు 12,87,091

గతంలో జిల్లా ఓటర్లు 36,99,743

వికారాబాద్ జిల్లాలో ఓటర్లు 8,07,374


గల్లంతైన ఓట్లు 2,10,297

గతంలో జిల్లా ఓటర్లు 10,17,671

**రంగారెడ్డి**

ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఓటర్ల ముసాయిదా జాబితా నేడు విడుదలైంది. గతంలో రంగారెడ్డి జిల్లాలో 36,99,743 మంది ఓటర్లు ఉండగా.. ప్రస్తుతం 24,12,652 ఓటర్లకు తగ్గింది. 12,87,091 ఓట్లు గల్లంతయ్యాయి. ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో పట్టణ ప్రాంత ఓట్లే గణనీయంగా తగ్గాయి. హైదరాబాద్ శివారుల్లో విస్తరించి ఉన్న జిల్లాలో వలస ఓటర్లు అధికంగా ఉండటంతో ఎస్ఐఆర్ ద్వారా ఈ ఓట్లన్నీ కోల్పోవల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 12,12,381 పురుషుల ఓట్లుండగా.. 12,00,062 స్త్రీలు., 209 థర్డ్ జండర్స్ ఓట్లున్నాయి.

వికారాబాద్‌లో.. ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదులో భాగంగా - మిగతా2లో



# నిరుద్యోగ కోరల్లో యువత!



ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# మూడు దశాబ్దాల ప్రజాసేవకు ప్రతిరూపం

రాజకీయాల్లో పదవులు వచ్చినప్పుడే ప్రజలకు కనిపించే నాయకుల మధ్య పదవి ఉన్నా లేకున్నా 24 గంటలు ప్రజల మధ్యే ఉండే నాయకుడు ఉప్పల వెంకటేష్ అని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు విశ్వాసనీయంగా చెప్పుకొస్తున్నారు.మూడు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న ప్రజాసేవ నేటి సమాజానికి స్పూర్తిదాయక ప్రస్థానంగా నిలిచింది.



# ప్రాజెక్టుల అభివృద్ధి పనులకు వేగంగా టీడీఆర్ మంజూరు చేయాలి



ప్రాజెక్టుల అభివృద్ధి పనుల అమలులో టీ డి ఆర్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ )ను అవసరమైన మేరకు, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ వేగంగా మంజూరు చేయాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఎం ఎం సి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంజినీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాల ఉన్నత ధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, ప్రాజెక్టుల అవసరాలు, టి డి ఆర్ వినియోగం, భవిష్యత్ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై ఆయన సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు నిజంగా అవసరమైన ప్రాజెక్టులకు మాత్రమే టీడీఆర్ ను ప్రాధాన్యత క్రమంలో వినియోగించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు అవసరాలు, ప్రజా ప్రయోజనం, స్థల అవసరం, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే టీడీఆర్ కు సంబంధించిన ప్రతిపాదనలను ముందుకు ...



# లీజులు లేకుండానే అక్రమంగా గనులు తవ్వకాలు

ఎక్మాయిగుట్ట సర్వే నంబర్ 147లో యథేచ్ఛగా తవ్వకాలు

ప్రభుత్వ ఆదాయానికి గండి.. పట్టించుకోని శాఖాధికారులు



వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామ పరిధిలోని గుట్ట ప్రాంతంలో సర్వే నంబర్ 147లో 243 ఎకరాలు కలదు ఆ ప్రాంతంలో అక్రమంగా గనుల తవ్వకాలు జరుగుతున్నాయి.

# కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌పై స్టే ఎత్తివేయాలి

## పెండింగ్ దరఖాస్తులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలి: రవీందర్ యాదవ్



**షాద్‌నగర్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి):** కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలపై ఉన్న స్టేను వెంటనే ఎత్తివేసి, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం విడుదల చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో అండగా నిలుస్తున్నాయని అన్నారు. పథకాలను నిలిపివేయడం పేద కుటుంబాలపై భారం మోపడమేనని పేర్కొన్నారు. హైకోర్టులో కేసు కొనసాగుతున్న సమయంలో ప్రభుత్వం సకాలంలో కౌంటర్ దాఖలు చేసి, పేదల ప్రయోజనాలను కాపాడేందుకు సమర్థవంతంగా వాదించాల్సి ఉండేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని అమలు చేయకపోగా, ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను నిలిపివేయాలని చూడటం సరికాదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, తులం బంగారం హామీ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద ఆడబిడ్డల ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిర్ణయాలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అవసరమైతే ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, నరేందర్, రాజ్యలక్ష్మి, రాంబాల్ నాయక్‌తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేలాదిమంది చిన్నారుల నృత్య గీతాలాపనతో మారుమోగిన లలిత కళాతోరణం

- జయ జయహే తెలంగాణ, వందేమాతరం గీతాలాపనలు.
- వందలాది వీణలతో వీనుల విందైన సంగీతం
- అతిథులను ఆకట్టుకున్న చిన్నారుల పెయింటింగ్స్.
- ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సొంతం.




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 17(ప్రజా జ్యోతి )** తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ మరియు సంగీతిక కళానిలయం సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన తెలంగాణ తల్లికి వందనం భరతమాతకు అభివందనం అనే కార్యక్రమం హైదరాబాద్ లలిత కళాతోరణం లో విందుగా జరిగింది, వేలాది మంది చిన్నారులు జయ జయహే తెలంగాణ గీతానికి నృత్యాన్ని అందించారు అదేవిధంగా వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అదేవిధంగా భారత స్వాతంత్రానికి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం అంటూ గీతాన్ని ఆలపిస్తూ చిన్నారులు తమదైన శైలిలో నృత్యాలు చేశారు దృశ్యాన్ని చూసిన సబికులు మంత్రముగ్ధులయ్యారు. వేలాది మంది ఒకే వేదికపై ఒకే టైంలో నృత్యం చేసినందుకుగాను ప్రముఖ సంస్థ ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో ఈ కార్యక్రమాన్ని రికార్డ్ కు ఎంపిక చేసింది. లలిత కళాతోరణం అధ్యంతం ప్రొద్దున నుండి సాయంత్రం వరకు ఒక కళా జాతరను తలపించింది. తమ చిన్నారులు వేదికపై నృత్యాలు చేస్తుంటే వారి తల్లిదండ్రుల సంతోషం అంతుపట్టలేదు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చిన్నారులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు చిన్నారులు వారి చిన్ని చిట్టి చేతులతో చాలా చక్కనైన బొమ్మలు గీశారు. సభ మొదటి సెషన్లో సంగీత గీతాలు దాదాపు 50 జాతీయ గీతాలను ఆలపించారు, మధ్యాహ్నం తర్వాత 40 జాతీయ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం పెట్టడం వల్ల చిన్నారులలో దేశం పట్ల రాష్ట్రం పట్ల భక్తి పెరుగుతుందని అన్నారు. రసమయి కళా సంస్థల అధినేత రాము మాట్లాడుతూ తెలంగాణ కళా జాగృతి అధినేత పద్మా వెంకటేష్ చేస్తున్న కృషిని కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు ఎల్లన్న మాట్లాడుతూ జయ జయహే తెలంగాణ పాడటం వల్ల రాష్ట్రానికి వందేమాతరం పాడడం వల్ల తెలంగాణ ఆంధ్ర చిన్నారులను ఏకం చేసి జాతీయ సమైక్యవాదాన్ని పెంపొందించినట్టుగా అనిపిస్తుంది అన్నారు. సలహా మండలి సభ్యులు దరువు అంజన్న మాట్లాడుతూ అందెశ్రీ అందించిన రాష్ట్రీయ గీతానికి నిజమైన నివాళి నేడు లభించిందని అది తెలంగాణ జాతికి గర్వకారణం అని అదేవిధంగా వందేమాతర గీతాన్ని 150 సంవత్సరాల పాటు కొనియాడుతూ నేడు వేలాది మంది నృత్యం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా సాంఘితిక కళానిలయం అనిత ప్రియదర్శిని చాలా చక్కనైన వ్యాఖ్యానాన్ని అందించారు. ఇంత గొప్ప కార్యాన్ని అందించిన సంగీతిక కళానిలయం మరియు తెలంగాణ కళాజాగృతి సంస్థ అధ్యక్షులు అనిత ప్రియదర్శిని మరియు పద్మ వెంకటేశులను అతిథులు ఘనంగా సత్కరించారు వీరికి సహకరించిన రాందాస్ సన్మానించారు. అదేవిధంగా ఎంతో కృషిచేసి చిన్నారులలో ఉన్నటువంటి కళను వెలికి తీసి వారి ప్రతిభను లలిత కళల తోరణం లో ప్రదర్శించేలా చేసిన సంగీత నృత్య గురువులను ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు వారికి శాలువాలు మరియు జ్ఞాపికను ఇచ్చి పొగడ్తలతో ముంచెత్తారు, కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వేలాదిమంది కళాకారులకు సంస్థ సర్టిఫికెట్లను అందజేసింది.

# గరుడ పంచమి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఫరూఖ్‌నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**షాద్ నగర్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి :** శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో గరుడ పంచమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గరుడ పంచమి హిందూ సంప్రదాయంలో విశిష్టమైన పర్వదినమని అన్నారు. శ్రీ మహావిష్ణువుకు పరమ భక్తుడైన గరుత్మంతుడిని పూజించే ఈ రోజున భక్తులు స్వామివారిని, గరుడ దేవుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారని తెలిపారు. గరుడ పంచమి సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆధ్యాత్మికతతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అర్చకులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కేకే కృష్ణ, సాయి ఈశ్వర్ రెడ్డి, ఒగ్గు కిషోర్, కుమార్ గౌడ్, రాంభూపాల్,



జాంగారి రవి, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, మాజీ కౌన్సిలర్ ప్రతాపరెడ్డి, కానుగు అనంతయ్య, పలభట్ల బాలరాజ్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి, లింగారెడ్డిగూడ ఉపసర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హాఫీజ్ పేట్ డివిజన్ లో పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి:

## కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హాఫీజ్ పేట్ డివిజన్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మియాపూర్ సర్కిల్ - 48, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ ని కలిసి వివిధ ప్రజా సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ....హాఫీజ్ పేట్ డివిజన్ మదీనాగూడ గ్రామం ప్రధాన రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని,హుడా కాలనీ లో పెండింగ్ సీసీ రోడ్డు పనులు హాఫీజ్ పేట్,సాయినగర్ లో నీ అంగన్వాడీ కేంద్రం రోడ్డు ,హిందూ స్మశానవాటికకు వెళ్ళే పెండింగ్ సీసీ రోడ్లు వెంటనే పూర్తి చేయాలని,హుడా కాలనీ రైతు బజార్ ను వెంటనే స్థానిక ప్రజలకు అందుపాటులోకి వచ్చేలా కృషి చేయాలని, హాఫీజ్ పేట్ గ్రామం,ఖైదమ్మకుంట వద్ద చెత్త సేకరణ రోజు చేపట్టాలి అని, ఖైదమ్మకుంట చెరువులోకి వర్షపు నీరు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అని,హాఫీజ్ పేట్ కుమ్మర బస్తీలో పెండింగ్ సీసీ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని,సంబంధిత అధికారులు వెంటనే పర్యటించి సమస్యలని పరిష్కరించాలి అని డిమాండ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మారెళ్ల వెంకటేశ్వర్లు,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో, బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్,అశోక్ ముదిరాజ్,సాయి నాయక్, మల్లేష్,శ్రీకాంత్ , లోకేష్, ఇతరులు పాల్గొన్నారు.




# ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ ఎస్ నాయకులు

## ఓటర్లూ.. మీ పేరు జాబితాలో ఉందో లేదో చూసుకోండి

## షాద్‌నగర్ మున్సిపాలిటీలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల



**షాద్‌నగర్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అనంతరం రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ విడుదల చేశారు. పట్టణంలోని 28 వార్డులకు సంబంధించిన బూత్‌ల వారీగా జాబితాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఓటర్లు తమ పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. వివరాల్లో తప్పులు, అభ్యంతరాలు లేదా మార్పులు అవసరమైతే నిర్ణీత గడువులో సంబంధిత బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ ముందుగానే తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని అగ్గనూరు బసవేశ్వర్ సూచించారు. కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు భాస్కర్, శారద, సంతోషమ్మ, హరీష్, అగ్గనూరు నందు, అగ్గనూరు కిట్టు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ భవనం మీద నుండి కిందపడి వ్యక్తి మృతి

**శేరిలింగంపల్లి,ఆగస్టు17(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో గత కొంతకాలంగా హాస్టల్లో ఉంటున్న ప్రకాశం జిల్లా కనిగిరి నివాసి కల్లూరి సుబ్బారావు (38)సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో హాస్టల్ బిల్డింగ్ మీద నుండి కింద పడి చనిపోవడం జరిగినది.హాస్టల్ యజమాన్యం ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేయడం జరిగినది.హాస్టల్ యజమాన్యంతో మాట్లాడి సంఘటన వివరాలు సేకరించడం జరిగినది. ఇది హత్య,ఆత్మహత్య అనే కోణంలో పోలీస్ శాఖ సంఘటన స్థలంలో వివరాలు సేకరించడం జరిగింది.పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించిన ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ హత్యనా ఆత్మహత్యనా అనే కోణంలో కేసు నమోదు చేశాం అని తెలిపారు.



# జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డికి జాతీయ సమగ్రతా అవార్డు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** 2026 అందించిన వందే భారత్ సినీ యూనిట్, వంశీ ఇంటర్నేషనల్ సంస్థ ఈ అవార్డును ఆగస్టు 15 నాడు రవీంద్రభారతిలో అందించారు.వంశీ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వంశీరామరాజు,చిత్ర దర్శకులు రేలంగి నరసింహారావు,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణల చేతుల మీదుగా ఈ అవార్డు కసిరెడ్డి భాస్కరరెడ్డి అందుకున్నారు.ఈ సందర్భంగా వందే భారత్ చిత్ర డైరెక్టర్ కళారత్న మల్లం రమేష్ మాట్లాడుతూ...జాతీయ సమైక్యత,సమగ్రతల కోసం అనేక రకాలుగా కృషి చేస్తున్న కసిరెడ్డి భాస్కరరెడ్డి ఈ అవార్డుకు అర్హులుగా పేర్కొన్నారు.పర్యావరణం,భవిష్యత్తు తరాల హక్కులను కాపాడేందుకు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి చేస్తున్న కృషిని మల్లం రమేశ్ అభినందించారు.ఇదే వేదికపై ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజ కి అవార్డు ప్రదానం చేశారు.బాధ్యత మరింత పెరిగింది. కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనకు జాతీయ సమైక్యతా అవార్డును అందించి,దేశం పట్ల నా బాధ్యతను మరింత పెంచేలా చేశారని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు.తననీ అవార్డుకు ఎంపిక చేసిన వందే భారత్ చిత్రం డైరెక్టర్ మల్లం రమేష్,వంశీ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# పిజిటి జువాలజీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

## మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య

## ఈ నెల 20 వరకు దరఖాస్తులు సమర్పించాలి

**యాచారం, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి):** జువాలజీ పోస్ట్ కు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు. మండల పరిధిలోని గున్గల్ ఆదర్శ పాఠశాలలో ఈ పోస్ట్ ఖాళీగా ఉందని చెప్పారు. 9 తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బోధించడానికి పీజీటీ జువాలజీ (జంతు శాస్త్రం) పోస్ట్ ఖాళీగా ఉందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఎమ్మెస్సీ జువాలజీ, బీఈడీ పూర్తి చేసిన అర్హత కలిగి ఉండాలన్నారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 20 వరకు మోడల్ స్కూల్లో దరఖాస్తులు సమర్పించాలని చెప్పారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమం

**కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలి కు నిరసనగా శంకర్‌పల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా..**




**శంకర్ పల్లి: ఆగస్టు17( ప్రజా జ్యోతి )** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రకు నిరసనగా సోమవారం శంకర్ పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట శంకర్ పల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గండి చర్ల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ. లిపేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసాగా నిలిచిన.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై తెలంగాణ హైకోర్టు నాలుగు వారాలపాటు స్టే విధించింది..ఈ కేసులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి తగిన సమయం కోర్టు ఇచ్చినా, కౌంటర్ దాఖలు చేయకపోవడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. కోర్టు ఇచ్చిన గడువులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, వేలాది మంది లబ్ధిదారులు అనిశ్చితిలో పడిపోయారని.ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అన్నారు. లిపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న పథకాలను కాపాడాలని, ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన కౌంటర్ దాఖలు చేసి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను పునరుద్ధరించాలని ఈ ధర్నా తో .. కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాలు పేదింటి కుటుంబాలకు అందేలా... చూడాలని అన్నారుఈ కార్యక్రమంలో దీ=హా పార్టీ శంకర్ పల్లి మండల మరియు మున్సిపల్ నాయకులు, మాజీ ఎంపీపీలు ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి, చిన్న నరసింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాయక్, లింగ ముదిరాజ్, సీనియర్ న్యాయవాది ఉపేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వాసుదేవ కన్నా, లక్ష్మీ నరసింహ రెడ్డి, ఫరీద్, కౌన్సిలర్లు ఉషా విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, సర్పంచులు శేఖర్, ప్రభు గౌడ్, మాజీ సర్పంచులు శ్రీధర్, నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భుజంగ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, ఉప సర్పంచ్ సీతారాం రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, జూలకంటి మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, రాఘవేందర్, రవీందర్ రెడ్డి, విష్ణు, అశోక్ గౌడ్, తొండ యాదయ్య, ఫహీమ్, రాజ్ కుమార్, మహిళలు శ్రీదేవి, ధనలక్ష్మి , సలీం బాయ్,ప్రకాష్ గౌడ్, శ్రీకాంత్,మహీందర్, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలి

ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో రాధారాణి

ప్రజావాణిలో భూ సమస్యలపై వినతులు




**యాచారం, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో ప్రజలు భూ సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వగా భూ సమస్యలపై వినతులు అందాయి. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నోడల్ అధికారి ఎంపీడీవో రాధా రాణి, తహసిల్దార్ అయ్యప్ప.. అన్ని శాఖల సంబంధిత అధికారులతో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదుల స్వీకరించి సంబంధిత అధికారుల ద్వారా సమస్యల్ని పరిష్కరించేందుకు అధికార యంత్రం కృషి చేయాలన్నారు. సమస్యలను పెండింగ్లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రజావాణిలో ప్రధానంగా భూ సమస్యలపై మూడు ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయించి తహసిల్దార్ కు పంపామని పేర్కొన్నారు. ప్రజావాణిలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యను కాపాడాలి

శక్తి పాలసీ, జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్

షాద్‌నగర్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా




**షాద్‌నగర్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి):** పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాలని, విద్యార్థుల భవిష్యత్‌కు నష్టం కలిగించే విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ విద్యార్థులు షాద్‌నగర్‌లో ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ పట్టణంలోని ముఖ్య కూడలిలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లలను పాలిటెక్నిక్ విద్యలో చేర్పిస్తున్నారని తెలిపారు. మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసిన అనంతరం ఈసెట్ ద్వారా ఇంజనీరింగ్‌లో చేరి ఉన్నత విద్య అభ్యసించాలనే లక్ష్యంతో విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. అలాంటి విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం చేసే విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.'యంగ్ ఇండియా స్కిల్స్' పేరుతో పాలిటెక్నిక్ విద్యార్థులను కేవలం నైపుణ్య కార్మికులుగా పరిమితం చేయడం సరికాదన్నారు. విద్యార్థుల్లోని సాంకేతిక నైపుణ్యాలను గుర్తించి ఇంజనీరింగ్, ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి, మౌలిక వసతులను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు.

షాద్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాలలో సరైన భవనం, వసతులు, సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీకాంత్ తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

# జాతీయ జెండా స్థానంలో మరో జెండాతో ర్యాలీ..

**విచారణకు ఎలిమినేటి డిమాండ్**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు17(ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లోని కమ్మగూడ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆగస్టు 15న నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగిందంటూ బీజేపీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాఠశాల విద్యార్థులతో జాతీయ త్రివర్ణ పతాకానికి బదులుగా ఆకుపచ్చ రంగు జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారని పేర్కొన్నారు.ఈ మేరకు బీజేపీ జీహెచ్ఎంసీ 53, 56 డివిజన్ల అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, బచ్చిగల రమేష్ కొత్త రాంరెడ్డి సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కోట్ల నవీన్‌కుమార్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంలో జాతీయ పతాకానికి బదులుగా ఇతర జెండాను ఉపయోగించడం అత్యంత గంభీరమైన అంశమని వారు పేర్కొన్నారు.అంతేకాకుండా పాఠశాల రోజువారీ కార్యక్రమాల్లో 'వందేమాతరం' గీతాన్ని విద్యార్థులకు బోధించడం లేదని ఆరోపించారు. పాఠశాలలో జాతీయ భావాలు, దేశభక్తి పెంపొందించే కార్యక్రమాల నిర్వహణపై కూడా అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. అధికారిక విచారణ జరపాలి: కమ్మగూడ మైనారిటీ గురుకుల పాఠశాలలో జరిగినట్లు ఆరోపిస్తున్న ఘటనపై సమగ్ర అధికారిక విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పాఠశాలలో జాతీయ పతాక వినియోగానికి సంబంధించి ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్న అంశాన్ని అధికారులు పరిశీలించాలని కోరారు. నిబంధనలు



ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జాతీయ పతాకం దేశ గౌరవానికి, సమైక్యతకు ప్రతీక అని పేర్కొన్న నాయకులు.. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి మరింత బలోపేతం అయ్యేలా విద్యాసంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు గుండ కృష్ణ, సురేష్, నందగిరి రమేష్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కోరల్లో యువత!

**ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి**

**డిమాండ్ చేసిన డివైఎఫ్ఐ సిపిఎం**

**ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష**

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 17 ప్రజా జ్యోతి:** ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో లక్షలాదిమంది ఉన్నత విద్యను అభ్యసించిన వారికి నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైందన్నారు.






2014లో మోడీ సర్కార్ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 12 ఏండ్లు గడుతున్నప్పటికీ ఉద్యోగాలు కల్పించకుండా యువతను మోసం చేస్తున్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ఐటి రంగంలో వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నెరవేర్చలేదు. మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కనిపిస్తామని అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా 62 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందన్నారు. 20వేల కానిస్టేబుల్ పోస్టులకు ఖాళీలు ఉంటే 7వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ శాఖలో సుమారు 9వేల మంది పదవి విరమణ పొందుతున్నారు.

తెలంగాణలో 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి?

వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 11వేల కోట్ల స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి. ఈనెల 20న నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నిర్వహించే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు చాతళ్ల జంగయ్య, బుగ్గరాములు, అంజయ్య, రావుల జంగయ్య, కిషన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, నాయకులు విజయమ్మ, ఇందిరా,స్వప్న, ఆనంద్, శంకర్, నర్సింహ, చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జంగయ్య, గజ్జల మహేష్, లింగం, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ, తరంగ్, శ్రీకాంత్, మణి, బన్నీ, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదవాడికి నీడ

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్

కొత్తూర్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన

మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి

ఇంటి ఆడపడుచుకు సారే అందజేసిన జాండగూడెం సుదర్శన్ గౌడ్



**కొత్తూర్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జగన్,మాజీ షాద్నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,గోవిందు నాయక్,కడెంపల్లి బాబు, పాశం కృష్ణ,తుప్పర బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో శ్రీవాణి వెల్లడి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు17(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీ వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను నేరుగా అధికారులకు వివరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు అందజేశారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజావాణి కార్యక్రమాలు కీలకం.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ సమస్యల కోసం వివిధ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై అధికారులను కలిసి సమస్యలను తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవో శ్రీ వాణి ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న రావిరాల గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# లోతుకుంట గణేష్ ఆలయంలో నాగదేవతకు ప్రత్యేక పూజలు



**అల్వాల్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని లోతుకుంటలోని గణేష్ ఆలయాన్ని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నాగదేవతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అనంతరం నాగదేవతను దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదాలు కోరుకున్నారు. నాగుల పంచమి పర్వదినం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మికి షాది ముబారక్ ను పాతరేస్తారా

**రేవంత్ సర్కార్ తీరుపై భగ్గుమన్న శేర్లింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు....**

**పీజేఆర్ స్టేడియం నుంచి జాతీయ రహదారి వరకు భారీ ర్యాలీ**

**తులం బంగారం ఆశ చూపి నిలువునా మోసం చేశారని ఆగ్రహం**

**పథకాలను తక్షణమే కొనసాగించాలని డిమాండ్.. చేస్తూ సీఎంపై నిప్పులు చెరిగిన మహిళలు**




**శేరిలింగంపల్లి,ఆగస్టు17 (ప్రజాజ్యోతి):** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసానిచ్చే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలిపివేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఆ హామీని నెరవేర్చకపోగా, దశాబ్ద కాలంగా అమలవుతున్న కల్యాణలక్ష్మిని సైతం అటకెక్కించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారావు దిశానిర్దేశంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో చందానగర్, హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్ రంగా రావు, మిద్దెల మల్లారెడ్డి,పారినంది శ్రీకాంత్,రామకృష్ణ గౌడ్, సంగారెడ్డి,కార్తిక్ రాయల,పొట్ట నరేందర్ యాదవ్,విజయ్ రెడ్డి,అల్లఉద్దీన్,జనార్ధన్ గౌడ్,రాజు,తదితరులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియం నుంచి 65వ నంబరు జాతీయ రహదారి (ఎన్ హెచ్-65) వరకు భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.తులం బంగారానికి ఆశపడి.. కేసీఆర్‌ను కోల్పోయాం!గత కేసీఆర్ ప్రభుత్వంలో నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష రూపాయలకు పైగా ఆర్థిక సాయం అందేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఆ పథకాలకు మంగళం పాడి పేదలను మోసం చేస్తోందని నాయకులు విమర్శించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని తీవ్రంగా ఎండగట్టారు. తులం బంగారానికి ఆశపడితిమి.. కేసీఆర్ ప్రభుత్వాన్ని వదులుకుంటిమి అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదింటి ఆడబిడ్డ గెలవాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథాతథంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

**మారుమోగిన ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు...**

ర్యాలీ ఆసాంతం కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా చేసిన నినాదాలతో హోరెత్తింది. కల్యాణలక్ష్మి పథకాలను పునరుద్ధరించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని మహిళలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు పలు నినాదాలు చేసారు రేవంతు.. ఓ రేవంతు.. నిన్ను గద్దె దించుడు.. మహిళల వంతు,కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కొనసాగాలి.. పేదింటి ఆడబిడ్డ గెలవాలి కాంగ్రెస్ సర్కార్ ఆయా.. షాదీ ముబారక్ గయా రేవంత్ కా కమాల్.. షాదీ ముబారక్ డమాల్. కాంగ్రెస్ సర్కార్ జానా.. ఫిర్ షాదీ ముబారక్ ఆనా సీఎంగా కేసీఆర్ మళ్లీ రావాలి.. కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలి,అంటూ ప్లకార్డులు చేతబూని హిందీ, తెలుగు భాషల్లో నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై కదం తొక్కారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తక్షణమే కొనసాగించకపోతే ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ భారీ ర్యాలీలో రాజన్న,ప్రకాష్ ,సలీం ,ప్రమోద్,చందర్ రావు, నగేష్ రెడ్డి,శభన,అంజి యాదవ్,శేఖర్ ముదిరాజ్, బాబా,సునీత, అనంత రెడ్డి,మల్లేష్, ఉపేందర్, ముజాహిద్ ,గిరి, మొదలగు ముఖ్య నాయకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోనాల సందడి



**ఉప్పల్,ఆగస్టు17,(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్లో సాహిత్య సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా కళాశాల సిబ్బంది, విద్యార్థులు అమ్మవారు, పోతురాజు వేషధారులతో పాటూ బోనాలను అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా డప్పు వాయిద్యాలతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బోనాల పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యనారాయణ,సాహిత్య సాంస్కృతిక విభాగం సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్, మహిళా సాధికారతా విభాగం సమన్వయ కర్త డా.ఎన్ రాజశ్రీ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, డా.ఎస్.యమునారాణి, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్. చంద్రసాగర్,డా.పి.వెంకటేశ్వర్లుకె.ప్రవంతి, ఎల్.అనూష పాల్గొన్నారు. ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్ సత్యనారాయణ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సాహిత్యసాంస్కృతిక విభాగం సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ బోనాల పండుగ మనకు భక్తి, ఐక్యత, క్రమశిక్షణ సాంస్కృతిక విలువలను గుర్తు చేస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు మన సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ సందర్భంగా అందరూ కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మహిళా సాధికారత విభాగం సమన్వయ కర్త డా.ఎన్ రాజశ్రీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాజెక్టుల అభివృద్ధి పనులకు వేగంగా టీడీర్ మంజూరు చేయాలి

**ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో యం యం సి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష**



**ఉప్పల్,ఆగస్టు 17,(ప్రజా జ్యోతి):** ప్రాజెక్టుల అభివృద్ధి పనుల అమలులో టీ డి ఆర్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ )ను అవసరమైన మేరకు, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ వేగంగా మంజూరు చేయాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఎం ఎం సి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంజినీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాల ఉన్నతధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, ప్రాజెక్టుల అవసరాలు, టి డి ఆర్ వినియోగం, భవిష్యత్ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై ఆయన సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు నిజంగా అవసరమైన ప్రాజెక్టులకు మాత్రమే టీడీర్ ను ప్రాధాన్యత క్రమంలో వినియోగించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు అవసరాలు, ప్రజా ప్రయోజనం, స్థల అవసరం, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే టీడీర్ కు సంబంధించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అభివృద్ధి పనుల అమలులో ఇంజినీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ విభాగాల మధ్య మెరుగైన సమన్వయం అత్యంత కీలకమని కమిషనర్ పేర్కొన్నారు రెండు విభాగాల అధికారులు, సిబ్బంది పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించాలని, అవసరమైన అనుమతులు, సాంకేతిక అంశాలు మరియు స్థల సంబంధిత సమస్యలపై సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే మౌలిక వసతుల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ,నిర్దేశిత కాలపరిమితిలో పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను విభాగాల వారీగా సమీక్షించి, వాటి పురోగతిని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే, అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించే సమయంలో భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కమిషనర్ సూచించారు. విభాగాల మధ్య సమాచార మార్పిడి, ఫీల్డ్ స్థాయి సమన్వయం, పనుల నాణ్యత పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.“ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే ప్రధాన లక్ష్యం. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, అవసరమైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి పనుల్లో మరింత వేగం, నాణ్యత సాధ్యమవుతుంది” అని కమిషనర్ పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ రావు, అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ రంజిత్ కుమార్, సూపరింటెండింగ్ ఇంజినీర్ లక్ష్మణ్, సిటీ ప్లానర్లు కృష్ణ మోహన్, శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నాగేందర్ , రమేష్ బాబు, రోహిణి డీఈఈ లు రేణుక, రవీందర్, మాధవి లతతో పాటు ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు రానున్న ఎమ్మెల్యే

*మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటే శ్రీశైలం*

**యాచారం, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నేడు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటే శ్రీశైలం చెప్పారు. మధ్యాహ్నం 12 గంటలకు మంతన్ గౌరెల్లి, 12:30 కు కేసి తండా, 1:30కు నల్లవెల్లి, 2:30కు తమ్మలోనిగూడా, 3:00 గం. కు చౌదర్పల్లి పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయనున్నారు అని చెప్పారు. ఎమ్మెల్యే పర్యటనలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



# ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమంలో బి ఎల్ ఎ లు, సీనియర్ నాయకులకు ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 17(ప్రజా జ్యోతి )** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , మాజీ కొర్పొరేటర్ కె .ఎమ్ గౌరీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, బేకు శ్రీనివాస్, డీసీసీ కమిటీ సభ్యులు జాకీర్, లక్ష్మి చౌదరి, గొరిగే బాలప్ప, మహిళా కాంగ్రెస్ నాయకులు సుజాత యాదవ్ , సుజాత, పల్లవి, అశ్విని, రేవతి మరియు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెట్ బషీరాబాద్, పద్మ నగర్, గణేష్ నగర్, కుత్బుల్లాపూర్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ లు, సీనియర్ నాయకులు మరియు డివిజన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధా కృష్ణ, గడ్డం రాజేందర్ రెడ్డి , పిట్ల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమంలో అంకితభావంతో పనిచేసిన లు, సీనియర్ నాయకులు మరియు డివిజన్ అధ్యక్షులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు.నాయకులు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమంలో బూత్ స్థాయిలో బి ఎల్ ఎ లు, నాయకులు మరియు కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ఓటర్ల వివరాల పరిశీలన, అర్హులైన ఓటర్లకు సంబంధించిన ప్రక్రియలో బాధ్యతాయుతంగా పనిచేసిన ప్రతి ఒక్కరికీ శుభాభినందనలు తెలియజేశారు.అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే నిబద్ధత, సమన్వయం మరియు అంకితభావంతో పనిచేస్తూ, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 17(ప్రజా జ్యోతి )** సిఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి భౌరంపేట్‌లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగను పురస్కరించుకుని నిర్వహించిన పూజా కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ....అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘనంగా “దివంగత నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ కెఎం.పాండు” 81వ జయంతి వేడుకలు.



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 17(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత “కెఎం. పాండు” 81వ జయంతి కార్యక్రమం ఈరోజు 132- జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వారి తండ్రిగారైన కేఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దివంగత నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ కెఎం.పాండు ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కె.ఎం. పాండు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళు లు అర్పిస్తూ, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నరసింహారెడ్డి, బలవంత్ రెడ్డి, పెద్ది మల్లేశం నల్ల లింగం ఆర్. మురళీ గౌడ్, జీ. నరహరి, రామన్, ఎన్. నగేష్, లక్ష్మణా చారి, కుత్బుల్లాపూర్ గ్రామస్తులు కృష్ణ గౌడ్, సుధాకర్ గౌడ్, నార్ల కంటి శంకర్, నార్ల కంటి శ్యామ్, కుంట వేణు, ఆటో బలరాం, నార్ల కంటి కుమార్, కావడి గోపాల్ రెడ్డి, నారాయణ, మధు రెడ్డి, ఇంద్రారెడ్డి, హేమలత, లావణ్య, డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లాల్‌బజార్‌లో భక్తుల కొంగు బంగారం నాగదేవత ఆలయం

**బోయిన్ పల్లి, ఆగస్టు17.(ప్రజా జ్యోతి):** తిరుమలగిరి లాల్‌బజార్‌లో కొలువుదీరిన నాగదేవత ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. నాగపంచమి, శ్రావణ మాసం వంటి పర్వదినాల్లో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నాగదేవతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.నాగదేవతను పూజిస్తే కుటుంబంలో శాంతి, సౌభాగ్యం కలుగుతాయని, సంతాన సౌఖ్యం, ఆరోగ్యం లభిస్తాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా నాగపంచమి సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పాలు, పసుపు, కుంకుమ, పూలతో నాగదేవతను ఆరాధించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. .

**భక్తులతో కిటకిట..**

పండుగ రోజుల్లో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది.తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని క్యూలైన్లలో నిలబడి నాగదేవతను దర్శించుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

**. పోలీసుల పటిష్ఠ భద్రత..**

భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో భద్రతను పర్యవేక్షిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్









పోలీసులు ఎప్పటికప్పుడు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ తమ వంతు సహకారం అందిస్తున్నారు.

**తరతరాలుగా విశ్వాసం..**

తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక విశ్వాసాలను కొనసాగిస్తూ లాల్‌బజార్ నాగదేవత ఆలయం స్థానిక ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. ప్రత్యేక పర్వదినాల్లో ఆలయాన్ని అందంగా అలంకరించి భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

**ప్రముఖుల దర్శనం...**

నాగపంచమి సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి నాగదేవతను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయొద్దు

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మూసాపేటలో బీఆర్ఎస్ ఆందోళన**

**తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ.. గాంధీ విగ్రహానికి లేఖ అందజేత**



**కూకట్ పల్లి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** పేద ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మూసాపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు. మూసాపేట లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలపై పునరాలోచించాలని కోరుతూ గాంధీ విగ్రహానికి లేఖను అందజేశారు. పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి అండ: తూము శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ"ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారు. ఈ పథకాలు లక్షలాది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాయి" అని అన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొన్నారు. ప్రజాదరణ పొందిన సంక్షేమ పథకాలను రాజకీయ కక్షతో పక్కన పెట్టడం లేదా రద్దు చేయాలని చూడటం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం గతంలో అమలులో ఉన్న ప్రజా సంక్షేమ పథకాలను రద్దు చేయాలని ప్రయత్నించడం ప్రజావ్యతిరేక చర్య అని శ్రావణ్ కుమార్ విమర్శించారు. పేదల సంక్షేమానికి విఘాతం కలిగించే నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాబు రావు, మల్లేష్, గరిగె తుకారాం, తూము మనోజ్, పవన్ రెడ్డి, రవీందర్, ఈశ్వర్, జైరాజ్, అరుణ్, గరిగె కృష్ణ, అర్జున్, వీరాచారి, జిల్లా అక్షయ్, కర్క నిఖిల్, అశోక్, ప్రదీప్ యాదవ్, సిద్దార్థ్, గిరీష్ తదితరులతో పాటు మహిళా నాయకులు శ్యామల, హరిత, పద్మ, శాంత, రమాదేవి, అనురాధ, ఉమా, సంధ్య, శిరీష, శివలీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సీపీఐ సమరభేరి

**సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి**

**సిపిఐ శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం**

**చేవెళ్లలో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం**





**చేవెళ్ల, ఆగస్టు 17(ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చేవెళ్లలో అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు నివాళులర్పించిన అనంతరం సీపీఐ ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ.. రైతులు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర, యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేసి ప్రజా ఆస్తులను కాపాడాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని, రైతుల భూములకు నష్టం కలగకుండా భూసేకరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

**బస్సు యాత్రను విజయవంతం చేయాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

సీపీఐ జాతీయ పిలుపులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో ఐదు రోజుల బస్సు యాత్ర చేపట్టినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రైతులు, కార్మికులు, యువత, విద్యార్థుల సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాలేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర, యువతకు ఉపాధి, కార్మికులకు కనీస వేతనాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. మతం, కులం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 20న అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని గుంటూరులో బస్సు యాత్ర ముగింపు సభ నిర్వహించనున్నట్లు జంగయ్య తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, బుద్దుల జంగయ్య, యాదయ్య రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం శేఖర్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, యాదగిరి పల్నాటి యాదయ్య, శ్రీదేవి, ప్రజా నాట్య మండలి సుధాకర్, క్రాంతి, వంశీ వర్ధన్ రెడ్డి, మంజుల, సత్తి రెడ్డి శ్రీనివాస్ పాలమాకుల శ్రీశైలం సుధీర్ సుధాకర్ గౌడ్, ముక్బుల్, చందు యాదవ్, వెంకట్ స్వామి, మల్లేష్, అంజయ్య, బాబురావు శ్రీను, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో పెట్టొద్దు

**కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17( ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 113 ఫిర్యాదులు, వినతులను కలెక్టర్ స్వీకరించారు. పెన్షన్లు, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలు సమర్పించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలోనూ ప్రజావాణి ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఇకపై ప్రతి సోమవారం ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే తమ సమస్యలను పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనింగ్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, జడ్పీ సీఈఓ సుధీర్, డీఆర్వో స్వర్ణలత, డీఆర్డీఓ శ్రీనివాస్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల



# 10 రోజులైన స్పందించని రెవెన్యూ అధికారులు.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 17(ప్రజా జ్యోతి )** జగద్గిరిగుట్ట డివిజన్లో జరుగుతున్న భూకబ్జాలపైన అటు సిపిఐ నాయకులు మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం ఇచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం దారుణమని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వాటిని కూల్చాల్సిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు. వినతి పత్రం ఇచ్చినప్పుడు కూల్చివేస్తామని చెప్పి కూల్చివేయకుండా తాత్సారం చేయడం వల్ల కబ్జాదారులు తాత్కాలిక నిర్మాణాల నుండి శాశ్వత నిర్మాణాలుగా చేసుకుంటున్నారని గత కొద్ది రోజుల నుండి కుత్బుల్లాపూర్ మరియు జగద్గిరిగుట్ట ప్రాంతాలలో కబ్జాలు మరింత పెరిగిపోతున్నాయని గతంలో కూల్చిన స్థలంలో నేడు మళ్ళీ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటన్నిటికీ కారణం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. జగద్గిరిగుట్ట ఆలయ స్థలంలో భూములను కాపాడుకోవడానికి సిపిఐ ఆధ్వర్యంలో అందరినీ ఏకం చేసి కార్యాచరణ ప్రకటిస్తామని దీనికి రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్, ప్లాస్టిక్ ఇస్తారాకులు, తయారు చేయకుండా విక్రయించకుండా కట్టడి చేయండి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 17(ప్రజా జ్యోతి )** ప్రజావాణిలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ గౌరవనీయులైన పింకేష్ కుమార్ (ఐ ఏ ఎస్ కలిసిన సామాజిక పర్యావరణ ప్రేమికులు, కోల రవీందర్ ముదిరాజ్, నగరంలో నాణ్యతలేని సింగిల్ యూజ్ ప్లాస్టిక్, ఇస్తరాకులు, ఫంక్షన్ హాల్స్, రైతు బజార్, వారాంతపు అంగట్లో, హోటల్స్, దేవస్థానాల వద్ద, క్యాటరింగ్ సెంటర్లు, విచ్చలవిడిగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్నారు, ఫంక్షనల్ యజమానులు, వేలాది రూపాయల అద్దె తీసుకొని స్టీల్ ప్లేట్లు ఇవ్వకుండా ప్లాస్టిక్ ఇస్తరాకుల్లో భోజనాలు వడ్డిస్తున్నారు, తినుబండారాల టిఫిన్ సెంటర్లు పర్యావరణాన్ని దెబ్బతీస్తూ యున్నారు దీనికి స్పందించిన కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులకు ఉత్తర్వులు ఇచ్చినారు ఫంక్షన్ హాల్ యజమానులను హోటల్ యజమానులను దేవస్థాన అధ్యక్ష కార్యదర్శులను పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు చేయాలని అన్ని సర్కిల్ కమిషనర్లకు ఉత్తర్వులు ఇచ్చినారు తదుపరివారికి నోటీసులు ఇవ్వాలని చెప్పడం జరిగింది ఈ సింగల్ యూస్ ప్లాస్టిక్ వల్ల గోమాత గోమాత జలమాత మానవుల ఆరోగ్యాలు కలుషితమవుతున్నాయి,వర్షం పడ్డప్పుడు డ్రైనేజీలలో ప్లాస్టిక్ నిండిపోయి కాలనీలు మునిగిపోతున్నాయి, మొన్న హైడ్రా,డ్రైనేజీలు క్లీన్ చేస్తుంటే టన్నులకొద్ది ప్లాస్టిక్ కవర్లు బాటిల్స్,ఇస్తరాకులు, బయటపడ్డాయి,వెంటనే స్పందించినందుకు కమిషనర్ ధన్యవాదాలు తెలుపడం జరిగింది

# వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**ఇండోర్ ఎయిర్ క్వాలిటీ నిపుణురాలు డా.ప్రియాంక కులశ్రేష్ఠ**

**హైదరాబాద్, ఆగస్ట్ 17 (ప్రజా జ్యోతి) :** వర్షాకాలంలో తేమ పెరగడం, గాలి ప్రసరణ తగ్గడం వల్ల ఇళ్లలో బూజు, డస్ట్ మైట్స్, అలర్జీ కారకాలు పెరిగి తుమ్ములు, అలర్జీ సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు వహించాలని ఇండోర్ ఎయిర్ క్వాలిటీ నిపుణురాలు డాక్టర్ ప్రియాంక కులశ్రేష్ఠ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఆమె మాట్లాడుతూ వర్షం గాలిలోని పెద్ద కణాలను కొంతవరకు తగ్గించినా, ఇంటి కాలుష్యాన్ని పూర్తిగా తొలగించదని అన్నారు. డైసన్ సీనియర్ టెక్నికల్ ఇంజినీర్ లోగన్ థామ్సన్ సూచనల మేరకు ఇంటిని పొడిగా, శుభ్రంగా ఉంచడం, కార్పెట్లు, కర్టెన్లు, పరుపులు, సోఫాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, అవసరమైతే ఎయిర్ ప్యూరిఫైయర్ వినియోగించడం ద్వారా అలర్జీ కారకాలను తగ్గించవచ్చని అన్నారు. ఏడాది పొడవునా ఇంటి గాలి నాణ్యతపై శ్రద్ధ అవసరమని సూచించారు.

# శేరిలింగంపల్లిలో ఘన వ్యర్థాల నిర్వహణ పటిష్టం:

**గౌలిదొడ్డిలో సీ అండ్ డీ వేస్ట్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను ప్రారంభించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ ఐఏఎస్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (ప్రజాజ్యోతి(:** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని గౌలిదొడ్డిలో 'రీ సస్టైనబిలిటీ' సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాల బదిలీ కేంద్రాన్ని (ట్రాన్స్‌ఫర్ స్టేషన్) రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్ సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎంసీ కమిషనర్ జి. సృజన ఐఏఎస్,అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్,శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్, సెరిలింగంపల్లి సర్కిల్-49 డిప్యూటీ కమిషనర్‌తో పాటు వివిధ ప్రభుత్వ అనుబంధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... నగరంలో పెరుగుతున్న నిర్మాణ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడానికి, తరలించడానికి మరియు సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ సరికొత్త సదుపాయం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా శేరిలింగంపల్లి ప్రాంతాన్ని మరింత పరిశుభ్రంగా,పచ్చదనంతో కూడిన శాశ్వత స్థిరమైన పట్టణ ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. పరిశుభ్రమైన,హరిత,సుస్థిర శేరిలింగంపల్లి నిర్మాణంలో ఇదొక కీలక అడుగు అని అన్నారు.

# చౌడాపూర్ మండల ఇన్చార్జి ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డికి జిల్లాస్థాయిలో అవార్డు

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు
శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం
అభినందించిన కొత్తపల్లి గ్రామ పెద్దలు

శ్రీనివాస్ రెడ్డికి జిల్లా స్థాయి గుర్తింపు
అవార్డు రావడంపై గ్రామస్తుల హర్షం
శాలువాతో ఘనంగా సన్మానం

సేవలకు దక్కిన జిల్లా స్థాయి గౌరవం
శ్రీనివాస్ రెడ్డికి అభినందనల వెల్లువ
కొత్తపల్లి గ్రామ పెద్దల ఘన సత్కారం

అవార్డు అందుకున్న శ్రీనివాస్ రెడ్డి కొత్తపల్లి గ్రామంలో ఘన సన్మానం శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పెద్దలు





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోత) ఆగస్టు 17** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామపంచాయతీని పరిశీలించిన ఇన్చార్జి ఎం పి ఓ శ్రీనివాస్ రెడ్డిని అవార్డు అందుకున్న శ్రీనివాస్ రెడ్డికి కొత్తపల్లి గ్రామ పెద్దలు ఘన సన్మానించారు.చౌడాపూర్ మండల ఇంచార్జ్ ఎంపీ ఓ శ్రీనివాస్ రెడ్డికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని కొత్తపల్లి గ్రామ పంచాయతీ గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.శ్రీనివాస్ రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో అవార్డు లభించడం పట్ల కొత్తపల్లి గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ..శ్రీనివాస్ రెడ్డికి జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం చౌడాపూర్ మండలానికి,కొత్తపల్లి గ్రామానికి గర్వకారణమని అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆయనకు మరిన్ని అవార్డులు,ఉన్నత స్థాయి గుర్తింపులు రావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ పంచాయతీ పెద్దలు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాములమ్మ శ్రీనివాస్,పీఏసీఎస్ డైరెక్టర్ చెన్నయ్య,జంబుల రాఘవేందర్,వార్డు సభ్యులు యాదిలాల్,చౌడాపూర్ మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనివాస్,కర్నే శ్రీను,జంబుల నరేందర్,బుగేష్ మరియు పంచాయతీ సిబ్బంది అలాగే నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొని శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవనికి ఆర్థిక పునర్ధరణ చేపట్టాలి :

పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవ ఆర్థిక భరోసా పథకాలైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో కు వినతి పత్రం

**కొడంగల్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి న్యూస్** :కొడంగల్ మండల కేంద్రం ఎమ్మార్వో కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గార్ల సూచన మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కొడంగల్ డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి పత్రం అందించడం జరిగిందని తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోల దామోదర్ రెడ్డి , 2వ వార్డ్ కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఏరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి,ఆర్థిక భరోసా పథకాలైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించి వెంటనే అమలు చేయాలని 2014 అక్టోబర్ 2 న మాజీ ముఖ్యమంత్రి గౌరవ కెసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కొనసాగించాలని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆడబిడ్డలకు తులం బంగారం విషయాన్ని పక్కదారి పట్టించడానికి హైకోర్టులో కేసు వేయించి ఈ పథకాలను రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని ఈ పథకాలను వెంటనే అమలు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించడానికి అయినా సిద్ధమేనని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ నవాజ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి,మల్లేష్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ శివకుమార్ సింగ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ చారి,



వెంకట్,చిన్నయ్య మంగలి శేఖర్, రాజశేఖర్, హనుమంతు,శివ రాజ్,హకీమ్, రాఘవేందర్ రెడ్డి, శరణప్ప,పరమేష్, అమ్మి బాయ్, కాశమ్మ,అంజమ్మ, మధు,చింటూ,రవి తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం శ్రీకారం

ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకోవాలి

మొయినాబాద్ కమిషనర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్

**మొయినాబాద్: ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టిందని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తొలి దశలో ప్రాధాన్యతా ప్రాతిపదికన అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

**వివిధ వర్గాలకు అవకాశం:**

ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, టాడీ ట్యాపర్లు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసీమియా, సికిల్ సెల్ డిసీజ్, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న అర్హులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గతంలో దరఖాస్తు చేసిన వారికి వెసులుబాటు:

ఇప్పటికే ప్రజా పాలన 99 రోజుల గ్రామసభలు, ప్రజావాణి తదితర కార్యక్రమాల్లో దరఖాస్తులు సమర్పించి, అవసరమైన ధ్రువపత్రాలు అందజేసిన వారికి మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. గతంలో దరఖాస్తు చేయని వారు లేదా అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించని వారు ఆధార పత్రాలతో కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పింఛన్ మంజూరు:

దరఖాస్తులను వార్డు అధికారులు లేదా మున్సిపల్ కార్యాలయంలో స్వీకరిస్తారు. దరఖాస్తు అందిన వెంటనే రసీదు అందజేస్తారు. అనంతరం అర్హత పరిశీలన, క్షేత్రస్థాయి ధ్రువీకరణ నిర్వహించి అర్హుల జాబితాను ఉన్నతాధికారులకు పంపిస్తారు. జిల్లా కలెక్టర్ ఆమోదం అనంతరం పింఛన్ మంజూరు ప్రక్రియ చేపడతారు. ఆగస్టు 31వ తేదీ దరఖాస్తుల స్వీకరణకు చివరి గడువు అని కమిషనర్ తెలిపారు. చేయూత



పోర్టల్‌లో డేటా ఎంట్రీ ప్రక్రియను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రజలు అవసరమైన పత్రాలతో గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్ కోరారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

33 ఏళ్ల నాటి మధురస్మృతులను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు

గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్న పూర్వ విద్యార్థులు

**మొయినాబాద్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ పాత గేట్ సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 1987 నుంచి 1993 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1993 సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో కలిసి ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్‌లో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. 33 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న రోజులను, ఆనాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి స్నేహితులు ఇన్నేళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అప్పటి విద్యార్థులు నేడు తాము ఎంచుకున్న వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడటం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సత్కరించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, శివకుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, శరభయ్య, శంకర్‌రెడ్డి, సుదర్శన్‌రావు, తాజుద్దీన్, ప్రదిమారెడ్డి, మధుసూదన్, ఉమామహేశ్వరి, సుమతి, రామకృష్ణారెడ్డితో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




# శిక్షణ సంస్థల సమీపంలో బహిరంగంగా సిగరెట్ల విక్రయాలు

ప్రశ్నిస్తే దురుసు సమాధానాలు

నిబంధనలు గాలికి! అధికారుల చర్యల కోసం స్థానికుల డిమాండ్

**కూకట్ పల్లి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** : నగరంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఓ శిక్షణ సంస్థ సమీపంలో బహిరంగంగా సిగరెట్లు విక్రయిస్తున్న ఘటన స్థానికంగా చర్చనీ యాంశంగా మారింది. శిక్షణ కేంద్రం వద్దే సిగరెట్ల విక్రయాలు విద్యా, శిక్షణ సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై నిబంధనలు ఉన్నప్పటికీ, సంబంధిత దుకాణంలో బహిరంగంగా సిగరెట్లు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అక్కడే కొందరు సిగరెట్లు కాలుస్తుండటంతో అటుగా వెళ్లే విద్యార్థులు, మహిళలు, ఇతర పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారు వాపోతున్నారు.




**ప్రశ్నిస్తే దురుసు ప్రవర్తన**

సిగరెట్ల విక్రయాలపై కొందరు బాధ్యతాయుతమైన పౌరులు దుకాణ నిర్వాహకుడిని ప్రశ్నించగా, ఆయన సమాధానం చెప్పాల్సింది పోయి దురుసుగా ప్రవర్తించినట్లు స్థానికులు చెబుతున్నారు. “మా ఇష్టం.. ఎక్కడైనా అమ్ముకుంటాం” అన్నట్టుగా సమాధానం ఇవ్వడంతో పాటు, ప్రశ్నించిన వారితో వాగ్వాదానికి దిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**అధికారుల పర్యవేక్షణ ఏది?**

శిక్షణ సంస్థల సమీపంలోనే ఇలాంటి విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రభుత్వం ఒకవైపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ విక్రయాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఘటనపై విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులు, మహిళలు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రాంతాల్లో పొగాకు విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# నూతన విద్యార్థులకు కేఎల్‌హెచ్ జీబీఎస్ ఘన స్వాగతం




**హైదరాబాద్, ఆగస్ట్ 17 (ప్రజా జ్యోతి)** : కొండాపూర్‌లోని కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన విద్యార్థులకు పరిచయ కార్యక్రమం నిర్వహించినట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు ఎర్.కోనేరు లక్ష్మణ్ హవిష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేఎల్‌హెచ్ జీబీఎస్ డీన్ డా. ఆనంద్ బెతపూడి తోకలసి ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎఎస్ డా.జయప్రకాశ్ నారాయణ్, పాల్గొని విద్యార్థులు జ్ఞానం, నైపుణ్యాలతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీకాంత్ పరికిబండ్ల, వికాస్ సురేంద్రన్, దిలీప్ కుమార్, సాయి దోమ, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, డా.జె.శ్రీనివాసరావు, డా.ఎం.కిషోర్ బాబు, డా.సూర్య ప్రవీణ్ పాల్గొని విద్యార్థులకు పరిశ్రమలు, వృత్తి అవకాశాలు, నాయకత్వంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు.

# పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ముసాయిదా ఓటరు జాబితా విడుదల

2.76 లక్షల ఓటర్లలో 2.23 లక్షల మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పణ -- 52,872 మంది ఏ.ఎస్.డి జాబితాలో



**పరిగి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** పరిగి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదా జాబితాను విడుదల చేసినట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఇఆర్ఓ)ఊ వికారాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందు పరిగి నియోజకవర్గంలో మొత్తం 2,76,260 మంది ఓటర్లు ఉన్నారని, ఇంటింటి ఎన్యూమరేషన్ కార్యక్రమంలో భాగంగా 2,23,388 మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించారని సోమవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా ఆబ్సేంట్, షిఫ్టెడ్, డెత్ అలాగే డబుల్ (ఏ.ఎస్.డి) కేటగిరీలో 52,872 మంది ఓటర్లను గుర్తించినట్లు వెల్లడించారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నామని, వారు సెప్టెంబర్ 16వ తేదీలోపు తమ వివరణను అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన సమాచారం అందించాలని వాసు చంద్ర సూచించారు.

# భవానీనగర్ ప్రధాన రహదారికి ప్యాచ్‌వర్క్‌లు



**అల్వాల్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** భవానీనగర్ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న ప్రాంతాలకు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టారు. రహదారిపై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ రహదారి మరమ్మతు పనులు చేపట్టడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. రహదారి పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి గొట్టిముక్కుల, రాజేందర్ పుల్లి, శ్రీనివాస్ గౌడ్, రంగ, జగన్నాథం, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమ పట్టపై వెల్జాల్లో ఆందోళన

బొజ్జమ్మ న్యాయం కోసం 11వ రోజు దీక్ష


సంపూర్ణ మద్దతు తెలిపిన గ్రామస్తులు



**తలకొండపల్లి,ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** అక్రమంగా భూమి పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భూ బాధితురాలు ఆయిల్ బొజ్జమ్మ చేస్తున్న దీక్ష సోమవారానికి 11వ రోజు చేరింది. బొజ్జమ్మ భర్త వెంకటయ్యతో కలిసి శేఖర్ గౌడ్,రవి గౌడ్‌లకు సాగు కోసం ఇచ్చిన భూమిని కొందరు అక్రమంగా తమ పేరిట పట్టా చేయించుకున్నారని,తక్షణమే న్యాయమైన చర్యలు చేపట్టి తమ పేరిట పట్టా చేయాలని ఆమె కన్నీరు పెట్టుకున్నారు. ఈ దీక్షకు వెల్జాల్ గ్రామస్తులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. “న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు” అని నినదించారు. ఈ భూ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్,బిఆర్ఎస్ యువ నాయకుడు గణేష్,బిజెపి సీనియర్ నాయకుడు క్యాత్రమోని శ్రీనివాస్,కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆరిఫ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్,టిఆర్ఎస్ రాష్ట్ర రక్షణ సేన తలకొండపల్లి మండల అధ్యక్షుడు వద్దే సాయి,ప్రసాద్,జంగయ్య,విష్ణు,రాజు,శ్రీను,అయిల్ రవి,బొమ్మ శంకరయ్య,లచ్చయ్య,అయిల్ వెంకటేష్ గౌడ్,చీపిరి వెంకటయ్య,యుగంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న కారు.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం

మల్కాపూర్ శివారులో తెల్లవారుజామున ఘోర ప్రమాదం





**చేవెళ్ల, ఆగస్టు 17(ప్రజా జ్యోతి):** అదుపుతప్పిన కారు చెట్టును ఢీకొనడంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం చెందిన ఘటన చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్ నార్సింగి, గండిపేట పరిధిలోని మైహోమ్ అవతార్‌లో నివాసముంటున్న గుడిపూడి హరీష్ (38) రామన్నగుడకి హ్యుందాయ్ క్రెటా కారు(టీఎస్ 07 కెహెచ్ 8586)లో బయలుదేరారు. కారును ఏలిపాటి కావ్య (35) డ్రైవింగ్ చేస్తుండగా.. హరీష్ ముందు ఎడమవైపు సీటులో కూర్చున్నారు. మల్కాపూర్ శివారుకు చేరుకోగానే కారు అదుపుతప్పి రహదారి ఎడమవైపున ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. హరీష్‌కు తల, రెండు కాళ్లు, ఛాతీ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డ్రైవింగ్ చేస్తున్న కావ్యకు కూడా తలకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హరీష్ తండ్రి గుడిపూడి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు వేగం, డ్రైవింగ్ పరిస్థితులు, ప్రమాదానికి దారితీసిన ఇతర కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# కృష్ణనగర్‌లో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



**అల్వాల్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి** మచ్చ బొల్లారం పరిధిలోని కృష్ణనగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి, నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్ట వద్ద పాలు పోసి, ప్యాలాలు సమర్పించి నాగేంద్రుడిని పూజించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని నాగేంద్రుడి ఆశీస్సులు పొందారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించి, తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని నాగేంద్రుడిని ప్రార్థించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. వేడుకలు భక్తి వాతావరణంలో ప్రశాంతంగా, ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఏ. రాజేష్ ముదిరాజ్, అశోక్ ఆలయ కమిటీ సభ్యులతో పాటు పలువురు కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# కెపీహెచ్ బి లో గంజాయి మత్తులో దారిన వెళ్లే వ్యక్తులపై దాడులు


అల్లరిమూకలను అరికట్టడంలో పోలీసులు విఫలం... మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** కపిహెచ్ బి కాలనీ ధనలక్ష్మీ సెంటర్ వద్ద గత రెండు రోజుల క్రితం అల్లరి మూకల బారిన పడి గాయాలపాలైన బాధితులను కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి ఇన్ ఛార్జ్, నిజామాబాద్ జిల్లా బిజెపి ఇన్ ఛార్జ్ మాధవరం కాంతారావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెపిహెచ్ బి కాలనీలో అల్లరి మూకల దాడులు ఎక్కువ అవుతున్నాయని, మద్యం గంజాయి మత్తులో యువకులు అర్ధరాత్రి దాటితే దారిన పోయే వ్యక్తులపై దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెపిహెచ్ బి కాలనీలో గంజాయి విచ్చల విడిగా అమ్ముడవుతున్న పట్టించుకునే అధికారులే కనిపించడం లేదని ఆరోపించారు. కెపిహెచ్ బి కాలనీ ధనలక్ష్మీ సెంటర్ వద్ద ఇద్దరు యువకులపై దాడులకు పాల్పడిన యువకులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అర్బన్ ఐటి సెల్ కన్వీనర్ నర్వ పవన్ కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం ఓబీసీ మోర్చా కన్వీనర్ వినోద్ గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో వృద్ధుడు అదృశ్యం.. కుటుంబంలో ఆందోళన

ఇంట్లో లేఖ, సెల్‌ఫోన్ వదిలి వెళ్లిన 72 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగి



**కూకట్‌పల్లి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** కేపీహెచ్‌బీ కాలనీలో 72 ఏళ్ల వృద్ధుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళనకు గురిచేసింది. కుటుంబ సభ్యుల మధ్య స్వల్ప విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన వృద్ధుడు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నంకు చెందిన తేజమూర్తుల ఆనందరావు (72) తన కుమారుడు హర్షవర్ధన్ కుటుంబంతో కలిసి గత ఏడాది కాలంగా కేపీహెచ్‌బీ కాలనీలోని వెర్టెక్స్ సద్గురు కృప అపార్ట్‌మెంట్స్‌లో నివసిస్తున్నారు. ఆనందరావు రిటైర్డ్ ఉద్యోగి. ఈ మేరకు ఆగస్టు 16న సాయంత్రం 5:10 గంటల సమయంలో హర్షవర్ధన్ పని నిమిత్తం బయటకు వెళ్లారు. తిరిగి రాత్రి 7:30 గంటలకు ఇంటికి చేరుకున్న సమయంలో తండ్రి ఆనందరావు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఇంట్లో పరిశీలించగా ఆనందరావు తన మొబైల్ ఫోన్‌తో పాటు ఓ లేఖను వదిలి వెళ్లినట్లు గుర్తించారు. ఆ లేఖలో తాను ఇంటి నుంచి వెళ్లిపోతున్నానని, తన కోసం వెతకవద్దని, పోలీసులకు ఫిర్యాదు చేయవద్దని, తిరిగి ఇంటికి రానని పేర్కొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆనందరావు ఆచూకీ లభించలేదు. దీంతో కుమారుడు హర్షవర్ధన్ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అంగవైకల్యంతో ఉన్న విద్యార్థికి ట్రై సైకిల్ అందజేత



**బఎశ్రీశీకొడంగల్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి న్యూస్ :** కిసాన్ బంద్ సతీష్ స్నేహ వారి సహకారంతో, తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో కొడంగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న అంగవైకల్యం కలిగిన శ్రీహర్షకు ట్రై సైకిల్ తో పాటు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో గల కొండారెడ్డిపల్లి నుంచి పాఠశాలకు ప్రతిరోజూ రాకపోకలు సాగించేందుకు శ్రీహర్ష ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన విద్యావంతుల వేదిక ప్రతినిధులు, దాతల సహకారంతో ఈ ట్రై సైకిల్‌ను అందజేశారు. విద్యార్థి విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా, అతని రాకపోకలు సులభతరం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక నాయకులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న విద్యార్థులకు చేయూతనందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీహర్ష విద్యాభ్యాసంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్, కొడంగల్ మండల విద్యాధికారి రామిరెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ప్రోగ్రాం కన్వీనర్ గౌరారం గోపాల్, కార్యదర్శి పల్నాటి అనిల్ కుమార్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, రాములు, బసప్ప, ఎస్. నరసింహులు, అమ్మ నాన్న ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

ఎంపీడీవో బన్సీలాల్

ప్రజావాణిలో 3 ఫిర్యాదులు



**చేవెళ్ల, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు చేవెళ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో బన్సీలాల్ ఎమ్మార్వో కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజల నుంచి మూడు ఫిర్యాదులను స్వీకరించారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఒకటి, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి ఒకటి, వ్యవసాయ శాఖకు సంబంధించి మరొక ఫిర్యాదు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని అన్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో “ప్రజావాణి” కి కేవలం 2 దరఖాస్తులే







**తలకొండపల్లి,ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల “ప్రజావాణి “ కార్యక్రమానికి సోమవారం ప్రజల నుంచి కేవలం 2 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. ప్రజావాణికి హాజరైన ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ఏకీకృత ప్రజావాణి పోర్టల్ లో నమోదు చేసి,అర్జీదారులకు ఫిర్యాదు గుర్తింపు సంఖ్యతో కూడిన రసీదును అందజేస్తున్నట్లు ఎంపీడీఓ సీతారామమ్మ తెలిపారు. అందిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులతో చర్చలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండల పరిధిలోని 32 గ్రామపంచాయతీల ప్రజలకు “ప్రజావాణి” ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చే అవకాశం ఉన్నప్పటికీ,సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కేవలం ఇద్దరు మాత్రమే దరఖాస్తులు సమర్పించడం గమనార్హం. తలకొండపల్లి గ్రామం నుంచి విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యపై,చంద్రదాన గ్రామంలోని పల్లె దవాఖాన భవనం శిథిలావస్థకు చేరిందని మరో ఫిర్యాదు అందినట్లు తెలిపారు. మండలంలోని 23 శాఖల మండల స్థాయి అధికారులకు గాను ఒక్క ఫారెస్ట్ అధికారి మాత్రమే గైర్హాజరయ్యారని ఎంపీడీఓ వెల్లడించారు. ప్రజావాణికి హాజరుకాని అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కే.రమేష్ కుమార్,ఎస్.హెచ్.ఓ జానకిరామ్ రెడ్డి,వ్యవసాయ అధికారి రేణుకా చక్రవర్తిని,వైద్యాధికారులు స్నేహ,సైదమ్మ,పశువైద్య శాఖ డాక్టర్ శంకర్,ఏపీవో కృష్ణ,విద్యుత్ శాఖ ఏఈఈ విజయ్ కుమార్,హౌసింగ్ ఏఈఈ చక్రి,ఇరిగేషన్ ఏఈఈ ప్రణీత్,గ్రిడ్ ఏఈఈ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలు కళ్యాణ లక్ష్మిపై తప్పుడు ప్రచారాలు ఆపాలి

**పథకం కొనసాగింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి ముదిరాజ్**

**కూకట్ పల్లి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి ముదిరాజ్ విమర్శించారు. రాజకీయంగా ఉనికిని కాపాడుకునేందుకే బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కొనసాగింపుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని క్రాంతి ముదిరాజ్ స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సరైన చట్టబద్ధత లేకుండా, లోపభూయిష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం వల్లే ఈ పథకానికి సంబంధించి న్యాయస్థానంలో సమస్యలు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. దాని ఫలితంగానే ప్రస్తుతం కోర్టు తాత్కాలిక స్టే విధించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని రద్దు చేయలేదని, కేవలం హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక స్టే కారణంగానే ప్రస్తుతం నిధుల పంపిణీకి ఆటంకం ఏర్పడిందని వివరించారు. పథకం కొనసాగింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా పథకానికి సంబంధించిన నిధులను విడుదల చేస్తూనే ఉందని క్రాంతి ముదిరాజ్ తెలిపారు. కోర్టు స్టేపై డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించి అప్పీల్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా పథకాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకోవాలి పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో పథకాలను సక్రమంగా నిర్వహించని బీఆర్ఎస్ నాయకులకు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక హక్కు లేదని క్రాంతి ముదిరాజ్ అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ప్రజల్లో అపోహలు సృష్టించే



ప్రయత్నాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా రాజకీయ డ్రామాలు పక్కనపెట్టి వాస్తవాలను తెలుసుకోవాలని, పేద ప్రజలను తప్పుదోవ పట్టించే తప్పుడు ప్రచారాలను ఆపాలని ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ తరఫున క్రాంతి ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# మూడు దశాబ్దాల ప్రజాసేవకు ప్రతిరూపం :

**రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

తలకొండపల్లి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి): రాజకీయాల్లో పదవులు వచ్చినప్పుడే ప్రజలకు కనిపించే నాయకుల మధ్య పదవి ఉన్నా లేకున్నా 24 గంటలు ప్రజల మధ్యే ఉండే నాయకుడు ఉప్పల వెంకటేష్ అని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు విశ్వాసనీయంగా చెప్పుకొస్తున్నారు. మూడు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న ప్రజాసేవ నేటి సమాజానికి స్ఫూర్తిదాయక ప్రస్థానంగా నిలిచింది.

**కష్టాల నుంచి నాయకత్వం వరకు**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో జన్మించిన ఆయన చిన్నతనం నుంచే ఆర్థిక కష్టాలు, సామాజిక సవాళ్లను ఎదుర్కొంటూ పెరిగిన ఉప్పల వెంకటేష్,తాను పడ్డ కష్టం ఇతరులు పడకూడదనే సంకల్పంతో ప్రజాసేవలోకి అడుగుపెట్టారు. వార్డు మెంబర్ గా ప్రారంభమైన ఆయన ప్రయాణం, ప్రజల ఆదరణతో సర్పంచ్ గా, ఆపై జడ్పీటీసీ గా కొనసాగింది. జడ్పీటీసీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలో రెండో అత్యధిక మెజారిటీ సాధించి తెలంగాణలో రికార్డు సృష్టించారు. మిషన్ భగీరత వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడంలో కీలకపాత్ర పోషించారు.

**కుటుంబమే సేవా సంస్థ**

ఉప్పల వెంకటేష్ సేవా స్ఫూర్తిని ఆయన కుటుంబం కొనసాగిస్తోంది. కుమారులు డా. ఉప్పల అఖిల్, జనరల్ మెడిసిన్, డా. ఉప్పల అనిల్, పీడియాట్రిక్, కోడళ్లు డా. మేఘన, డా. భావన జనరల్ ఫిజీషియన్లుగా సేవలు అందిస్తున్నారు. వీరంతా వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా ప్రజాసేవగా చూస్తూ ప్రతిరోజు వందలాది మంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు.

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు**

విద్యా రంగంలో చదువుకునే తపన ఉన్నా ఆర్థిక ఇబ్బందులతో ఆగిపోతున్న విద్యార్థులకు కాలేజీ ఫీజులు, పుస్తకాలు, హాస్టల్ ఖర్చులు భరిస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్ ల వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇప్పిస్తున్నారు. ఆశ్రమ పాఠశాల ఏర్పాటు ద్వారా వేలాది మంది పేద, అనాథ విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి, విద్య అందిస్తున్నారు. ఆరోగ్య రంగంలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ను విరాళంగా ఇచ్చారు. నెలకు ఒకసారి గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు,పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్, మందులు అందజేసి ప్రజల ప్రాణాలు కాపాడారు. సొంత ఇంటి కల ఉన్నా డబ్బు లేని పేద కుటుంబాలకు సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి నిర్మాణ సామగ్రిని అందజేస్తున్నారు. కుటుంబంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు డబ్బు లేక ఇబ్బంది పడే కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం మాతృమూర్తుల పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.

**పదవి లేకున్నా ప్రజల గుండెల్లో**

రాజకీయ పదవి లేకపోయినా ఉప్పల వెంకటేష్ ఉదయం



నుంచి రాత్రి వరకు ప్రజల సమస్యలు వింటూ, పరిష్కరిస్తున్నారు. ఫోన్ చేస్తే వెంటనే స్పందించడం, అర్ధరాత్రి అయినా ఆసుపత్రికి తీసుకెళ్లడం ఆయన నైజం. అందుకే ప్రజలు ఆయన్ని మా సొంత మనిషి అని పిలుచుకుంటారు.

**కల్వకుర్తి ప్రజల ఆకాంక్ష**

మూడు దశాబ్దాల సేవతో ప్రజల మనసులు గెలుచుకున్న ఉప్పల వెంకటేష్ ను కల్వకుర్తి ఎమ్మెల్యేగా చూడాలని నియోజకవర్గ ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. ఇన్ని రోజులు పదవి లేకుండానే ఇంత సేవ చేశారు. పదవి వస్తే ఇంకా ఎంత చేస్తారో అనేది ప్రతి ఇంట్లో వినిపించే మాట. 2028లో జరిగే ఎమ్మెల్యే ఎలక్షన్ బరిలో ఉప్పల వెంకటేష్ ఉండి ప్రజల ఆకాంక్షను గెలుస్తారనే ఆశా ప్రజల్లో రికెత్తిస్తుంది.

# మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ ఐదుగురు!

**రెండు రోజులు జువైనల్ హోమ్‌కు తరలింపు**

**మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ట్రాఫిక్ సిఐ సూచన**

**మేడ్చల్, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** మైనర్లకు వాహనాలు అప్పగించి డ్రైవింగ్ చేయిస్తున్న వాహన యజమానులపై మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న మైనర్లను గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా తాజాగా మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడుతున్న ఐదుగురు మైనర్లని ట్రాఫిక్ పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని మీడియా ప్రకటనలో వివరాలను వెల్లడించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయడంతో పాటు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ కే. క్రాంతి కుమార్ స్పష్టం చేశారు. మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి జువైనల్



జస్టిస్ బోర్డు ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి రూ. 500 జరిమానా విధించడంతో పాటు రెండు రోజుల పాటు జువైనల్ హోమ్‌కు పంపేలా చర్యలు తీసుకున్నట్లు ట్రాఫిక్ సిఐ కే. క్రాంతి కుమార్ తెలిపారు.

**తల్లిదండ్రులే బాధ్యత వహించాలి**

మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని సిఐ క్రాంతి కుమార్ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మైనర్లుగా ఉన్నంతకాలం వాహనాలు నడపకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వాహన యజమానులు కూడా మైనర్లకు వాహనాలు అప్పగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

**ప్రమాదాల నివారణే లక్ష్యం**

మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను మరింత ముమ్మరం చేయనున్నట్లు సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులు సహకరించాలని కోరారు. మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్సహించే వారిపైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని సిఐ క్రాంతి కుమార్ హెచ్చరించారు.

# నాగిరెడ్డిగూడలో నూతన బీసీ కమిటీకి ఘన సన్మానం

**అధ్యక్షుడిగా బొడ్డు రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా కోడిచర్ల వెంకటేష్ యాదవ్**

**మొయినాబాద్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన బీసీ కమిటీ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు కోడిచర్ల వెంకటేష్ యాదవ్‌లను బీసీ యువకులు ఘనంగా సన్మానించారు. గ్రామంలోని బీసీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. నూతన కమిటీ ఎన్నికతో గ్రామంలోని బీసీ యువతలో నూతన ఉత్సాహం నెలకొంది. అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం బీసీ వర్గాలకు ఎదురవుతున్న సమస్యలు, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు, సామాజికంగా ఎదుర్కొంటున్న అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొడ్డు రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు కోడిచర్ల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బీసీ యువతకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని అన్నారు. గ్రామంలోని బీసీ యువతకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. బీసీ యువత ఐక్యతతో ముందుకు సాగితే గ్రామాభివృద్ధిలో మరింత కీలక పాత్ర పోషించవచ్చని పలువురు అన్నారు. కార్యక్రమంలో బీసీ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఫ్లెక్స్ బోర్డు తొలగిస్తుండగా విద్యుత్ షాక్.. యువకుడు మృతి

**బాలానగర్‌లో విషాద ఘటన.. ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు పోలీసుల వెల్లడి**



**బాలానగర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :**బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. షాపు వద్ద పడిపోయిన ఫ్లెక్స్ బోర్డును తొలగించే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై 26 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంజు చౌదరి (26) సోమవారం ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో బాలానగర్‌లోని గురుకృప గ్లాస్, ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్ దుకాణం వద్ద ఉన్నాడు. అక్కడ పడిపోయిన ఫ్లెక్స్ బోర్డును తొలగించే ప్రయత్నం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే అతని పెదనాన్న దయారాం చౌదరి సంజు చౌదరిను స్థానిక బాలానగర్‌లోని బీబీఆర్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో విధుల్లో ఉన్న వైద్యుడు పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా, మృతుడి తండ్రి, ఫిర్యాదుదారు దయరాం చౌదరి, తన కుమారుడి మృతి ప్రమాదవశాత్తు జరిగిందని, ఈ ఘటనపై తమకు ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. యువకుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

# హరి యూనివర్సిటీలో నేడు ఓరియంటేషన్ డే




**హైదరాబాద్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 18న ఓరియంటేషన్ డే నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(టీజీసీహెచ్ఈ) చైర్మన్ ప్రొ.డా.వి.బాలకిష్ట రెడ్డి విశిష్ట అతిథిగా హాజరుకానున్నారు. అంతర్జాతీయ, వైమానిక, అంతరిక్ష న్యాయశాస్త్ర నిపుణుడైన ఆయన నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్-చాన్సలర్, రిజిస్ట్రార్‌గా, మహీంద్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా డీన్‌గా సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్.ఎం, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి ఎం.ఫిల్, పిహెచ్డి పొందిన ఆయనకు 25 ఏళ్లకు పైగా బోధన, పరిశోధన అనుభవం ఉంది. విద్యార్థులకు మార్గదర్శకత్వం, ప్రేరణ అందించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు

# రాష్ట్రపతి పతకం అందుకున్న గంగపుత్ర బిడ్డ జోగుల నర్సయ్య

**35 ఏళ్ల సేవకు జాతీయ గుర్తింపు**

**అభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం.**




**తలకొండపల్లి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** యాదాద్రి జిల్లాకు చెందిన అదనపు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ జోగుల నర్సయ్యకి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. 1991లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోలీసు శాఖలో చేరి,35 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో ప్రజా భద్రతకు కృషి చేసిన ఆయన, 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పోలీస్ విశిష్ట సేవా పతకంకు ఎంపికయ్యారు. ఈ అరుదైన గౌరవానికి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘన సన్మానం జరిగింది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైల మిత్రులతో కలిసి డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ జోగుల నర్సయ్యకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నర్సయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం,అంబటి బిక్షపతి,కాడమోని నర్సింహ,అంబటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు..'కల్యాణ' భరోసా ఇవ్వాలి

**కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పునరుద్ధరించాలి**

**చేవెళ్లలో బీఆర్ఎస్ ధర్నా.. 'సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలు**





**చేవెళ్ల, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసాగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పథకాల నిలిపివేతను నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు.

**పేదల పెళ్లిళ్లకు అండగా నిలిచిన పథకాలు**

ధర్నాలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మాజీ ఇన్‌చార్జి దేశమొళ్ల ఆంజనేయులు, విజయార్య క్షత్రియ పాల్గొని మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయడం వల్ల పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల పెళ్లి సమయంలో ఈ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో భరోసా కల్పించాయని తెలిపారు. పథకాలను నిలిపివేయడంతో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడంతో పాటు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ప్రయోజనం అందించాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పునరుద్ధరించే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, రామా గౌడ్, గోనె కరుణాకర్ రెడ్డి, వంగ శ్రీధర్ రెడ్డి, ఉద్యమకారుడు శేరి రాజు, శేరి శివారెడ్డి, అనంత రెడ్డి, శేరి దర్శన్, తలారి యాదయ్య, బేగారి అనిల్, జాహీద్, తోట చంద్రశేఖర్, కసిరే వెంకటేష్, మాధవరెడ్డి, మాణిక్య రెడ్డి, కురువ మల్లేష్, ఉపేందర్ రెడ్డి, పృధ్వి రాజ్, అత్తెలి భాస్కర్ రెడ్డి, శ్యామ్ రావు, మహేందర్, శంకరయ్య, అంజన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్, శేఖర్, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, ముకరం రాజు, కుమార్, ఖలీల్, రమేష్, కడమంచి ఆనంద్, సాయినాథ్, అసిఫ్, చాకలి కృష్ణ, రాంచంద్రయ్య, బాలు, ప్రశాంత్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

**బీఆరెస్ నాయకులు కొంచె శివరాజ్**

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా**



**శేరిలింగంపల్లి,ఆగస్టు17 (ప్రజాజ్యోతి):** పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి షరతులు,ఆటంకాలు లేకుండా యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నడిగడ్డ తండా, అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం భారీ ధర్నా నిర్వహించారు.కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు కొంచె శివరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఊరట కల్పిస్తున్నాయని అన్నారు.ఆడపిల్లల వివాహ సమయంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలను కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.పథకాల అమలులో ఎలాంటి కొత్త షరతులు, ఆంక్షలు విధించకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే పథకాలపై ఆధారపడుతున్న పేద కుటుంబాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఎస్ ఎన్ కిరణ్, కలినిది రోజా శ్రీనివాస్,సంతోష్ రెడ్డి, కొంచె ప్రేమ్ ,కుమార్ జహంగీర్,షేక్ హాఫీజ్, వంశీ,రవి,యాదయ్య సురేష్,మోహన్ తదితర కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాల పరిరక్షణ కోసం తమ మద్దతు తెలిపారు.

# ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఉండాలన్నదే తమ అంతిమ లక్ష్యం

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**తలకొండపల్లి,ఆగస్టు 17 ప్రజాజ్యోతి:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహించిన ఉద్యోగ ఎంపిక ప్రక్రియ ముఖాముఖి కార్యక్రమానికి సోమవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి కుటుంబంలో ఒకరు ఉద్యోగం చేయాలనేదే నా సంకల్పంమనీ,యువత తమలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగమైనా,ప్రైవేట్ ఉద్యోగమైనా ఏదో ఒక ఉద్యోగం చేసి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం తేవాలని సూచించారు.అప్పుడే మన సమాజం అభివృద్ధి చెందుతుంది అని పిలుపునిచ్చారు.యువతకు ఉపాధి కల్పించడం,వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం ఇలాంటి ఉద్యోగ ఎంపిక ప్రక్రియలు,శిక్షణా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహించిన ఉద్యోగ ఎంపిక ప్రక్రియ కార్యక్రమానికి తలకొండపల్లి మండలం నుండి 3మంది,ఆమనగల్ మండలం నుండి 8 మంది,వెల్దండ మండలం నుండి 11 మంది చొప్పున నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 22 మంది నిరుద్యోగ యువత ముఖాముఖిలకు హాజరయ్యారు.ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందజేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికీ యువత కృతజ్ఞతలు తెలిపారు.యువతకు "ఉద్యోగం కుటుంబానికి భరోసా సమాజానికి అభివృద్ధి" అనే నినాదంతో ముందుకు సాగుతామని యువత హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర,శ్రీనివాస్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్రాల్‌లో మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు

**అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**

**అల్వాల్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో యాప్రాల్ డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు. యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్, మహదేవ్‌పూర్, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో కొత్త స్ట్రీట్ లైట్ పోల్స్ ఏర్పాటు చేసి, వీధుల్లో మెరుగైన వెలుతురు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రహదారులకు, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తూ ట్రీ ట్రిమ్మింగ్ పనులు నిర్వహించారు. దీంతో రాత్రివేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురుతో పాటు రహదారి భద్రత పెరగనుందని తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. స్ట్రీట్ లైట్లు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

కార్యక్రమంలో శివరాజ్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, నితీష్‌తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు. పనులకు సహకరించిన యూబీడీ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్ రమేష్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి




**తలకొండపల్లి,మాడ్గూల్ ఆగస్టు,17 (ప్రజాజ్యోతి)**:రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులు సోమవారం హైదరాబాద్ లోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద,మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా అండగా నిలవడానికే సీఎంఆర్ఎఫ్ పథకం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి వేంకటేశ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డప్పు రఘురాములు, మాడుగుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్లు పయ్యావుల రమేష్ యాదవ్, బండి రఘుపతి, పడకల్ మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, నాయకులు సురేందర్ రెడ్డి, అవంచ నర్సింహారెడ్డి (రాజు),రేణు రెడ్డి ,జుట్టు తిరుపతి ముదిరాజ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన కావలి రాములు సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు మండల అధ్యక్షులు కాసు శ్రీనివాసరెడ్డికి తెలియజేశారు.స్పందించిన శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ తక్షణ సహాయంగా తన వంతు సహాయంగా రూ.4వేల రూపాయలను కార్యకర్తల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్,వాడాల నాగేష్,సత్యనారాయణ గౌడ్,వార్డు సభ్యులు జవాజ్,రామకొండ,బోరిగా ఆనందం,కావాలి పాపయ్య,గొర్రె శీను,కావాలి శేఖర్,భైరపాగ మార్కండేయ,బుడ్డ మహేష్,కావాలి మల్లయ్య,కావాలి గణేష్,గజ్జల రాములు,కావాలి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో నీట్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ఆరవ జోన్ జోనల్ ఆఫీసర్ భీమయ్య**



**యాచారం, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** 2026-2027 ఏడాదికి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నడపబడుతున్న నీట్ లాంగ్ టర్మ్ శిక్షణ కొరకు విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతుందని ఆరవ జోన్ జోనల్ ఆఫీసర్ భీమయ్య తెలిపారు. చిలుకూరు నందు బాలురకు, మహేంద్ర హిల్స్ నందు బాలికలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బాలురకు 100, బాలికలకు 100 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ లో బైపీసీ ఉత్తీర్ణులై నేటి 2026 రాసిన అన్ని కేటగిరీల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఏడబ్ల్యూఎస్ విద్యార్థులు మాత్రమే లాంగ్ టర్మ్ శిక్షణకు అర్హులు అన్నారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు వివరాలకు హెచ్టిటిపిఎస్://టిజిఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్. తెలంగాణ. జిఓవి.ఇన్ వెబ్సైట్ సందర్శించాలని సూచించారు. ఈనెల 22 వరకు దరఖాస్తుల సమర్పణకు గడువు ఉందన్నారు. అర్హులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# లక్షల్లో గల్లంతు

-మొదటిపేజీ తరువాయి

సోమవారం ఓటరు ముసాయిదా జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. 2011 ఓటరు జాబితా ప్రకారం వికారాబాద్ జిల్లాలో 10,17,671 మంది ఓటర్లుండగా.. ప్రస్తుతం 8,07,374 మంది ఓటర్లకు తగ్గింది. 2,10,297 ఓట్లు గల్లంతయ్యాయి. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా 2,10,297 ఓట్లకు సంబంధించి ఏఎస్‌డీ(గైర్హాజరు, వలస వెళ్లినవారు, మరణించినవారు) ఓట్లు ఉన్నట్లు గుర్తించి తొలగిస్తూ ముసాయిదాను ప్రకటించారు. తాండూరు నియోజకవర్గంలో భారీగా ఓట్లు గల్లంతయ్యాయి.

**సెప్టెంబర్ 16లోగా దరఖాస్తు చేసుకోవాలి**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయిలో ఓటరు ముసాయిదా జాబితాలు విడుదల అయినందున ప్రతి ఓటరు తమ పేరు, ఇతర వివరాలను ఓటరు లిస్టులో పరిశీలించుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్లు నారాయణరెడ్డి, దీపక్‌తివారీ సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులున్నా, మార్పులు, సవరణలు ఉన్నట్లయితే సంబంధిత ఎన్నికల అధికారిని సంప్రదించి సెప్టెంబర్ 16 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముసాయిదా జాబితాపై అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తుది ఓటరు జాబితా రూపొందిస్తామని తెలిపారు. తొలగించిన ఓట్లకు సంబంధించి నేటి నుంచి నోటీసులు జారీ చేయనున్నట్లు.. సంబంధిత ఓటర్లు సరైన రుజువులు చూపిస్తే జాబితాలో ఉంచి, మిగతా ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

# హైదరాబాద్ రన్--2026 సజావుగా నిర్వహణకు సమన్వయ సమావేశం

**ఆగస్టు 17న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సమావేశం**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ రన్--2026ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం (ఆగస్టు 17) మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు సమన్వయ సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ రన్--2026కు సంబంధించిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.సమావేశంలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్,ఐపీఎస్,డీసీపీ ట్రాఫిక్, సంక్రాంతి రవి కుమార్,అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ జి.హనుమంతరావు, ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీఎస్సీ సీఈ నవేద్ ఖాన్,మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ అధికారులు,ఎన్ఎండీసీ హైదరాబాద్ రన్నర్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.హైదరాబాద్ రన్--2026లో భాగంగా 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్, 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 10 కిలోమీటర్ల రన్,5 కిలోమీటర్ల రన్ నిర్వహించనున్నారు.ఈ రన్‌లు ఆగస్టు 29, 30 తేదీల్లో జరగనున్నాయి.21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్ హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమవుతాయి.5 కిలోమీటర్లు,10 కిలోమీటర్ల రన్‌లు మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ నుంచి ప్రారంభమై, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలిలో ఉన్న జి.ఎం.సి. బాలయోగి అథ్లెటిక్ స్టేడియం వద్ద ముగుస్తాయి.సమావేశంలో రన్ మార్గాల్లో ట్రాఫిక్ నిర్వహణ,రూట్ ఏర్పాట్లు, పోలీస్ సిబ్బంది బందోబస్తు, భద్రతా చర్యలు,పాల్గొనే రన్నర్లకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులు చర్చించారు.ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడింగ్, సైన్ బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టే అంశాలను కూడా సమీక్షించారు. హైదరాబాద్ రన్--2026ను సురక్షితంగా, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపడుతోంది.

# కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌ను కొనసాగించాల్సిందే

**మొయినాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా**

**పేదల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండించిన బీఆర్ఎస్**





**మొయినాబాద్ :ఆగస్టు 17 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మొయినాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మహేశ్వరం నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**పథకాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో మంది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాయని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఆ హామీని నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు.

**హైకోర్టులో ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలి**

కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకానికి సంబంధించి హైకోర్టులో కేసు విచారణ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సరైన సమయంలో కౌంటర్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించేలా ఉందని అనంతరెడ్డి అన్నారు. పథకాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే హైకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయడానికి వీల్లేదన్నారు.

**తులం బంగారం హామీ ఏమైంది?**

బీఆర్ఎస్ మొయినాబాద్ మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే పేదలకు ఉపయోగపడుతున్న కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాన్ని ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని నిలదీశారు. పేదల సంక్షేమంతో చెలగాటం ఆడితే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ప్రభుత్వం పేదల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

**పేదల పక్షాన బీఆర్ఎస్ పోరాటం**

కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను కొనసాగించే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పథకానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా నిధులు, లబ్ధిదారులకు అందాల్సిన సహాయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదల పక్షాన మరింత ఉధృతంగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పేదల సంక్షేమ పథకాలను కాపాడటం తమ పార్టీ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు**

ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మొయినాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారెడ్డి వెంకట్‌రెడ్డి, పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, ముదిగొండ రవి యాదవ్, 14వ వార్డు కౌన్సిలర్ శ్రీధర్, కుమ్మరి రాము, యెన్కెపల్లి బీఆర్ఎస్ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్‌తో పాటు పలువురు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ధర్నాకు హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పేదల ఆడబిడ్డలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

**11వ వార్డు సభ్యుడు రాజేందర్ నాయక్**

**ఇముల నర్వలో ఆంజనేయస్వామి ఆలయానికి భారీ విరాళం**

**రూ. 8,00,000/- లక్షల భారీ విరాళం అందజేసిన రాజేందర్ నాయక్,చందు నాయక్**



**కొత్తూరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని 11వ వార్డు సభ్యుడు రాజేందర్ నాయక్ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని ఇముల నర్వలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ. 8,00,000/- లక్షల భారీ విరాళం రాజేందర్ నాయక్,చందు నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆ హనుమంతుని కృపతో అందరూ ఆయురారోగ్యాలు, ధైర్యం, సుఖసంతోషాలతో వర్ధిల్లి, ప్రతి ఇంటా శాంతియుత వాతావరణం నెలకొనాలని మనస్ఫూర్తిగా వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ మిట్టు నాయక్,బాసు నాయక్,సతీష్ గుప్తా,భూపతి రెడ్డి,కోర్ర రవి నాయక్,శంకర్ నాయక్,బద్రి,రవి,మల్లేష్, నరేష్,శంకర్ నాయక్,హనుమంతు, చంద్రమోహన్,ఎస్ గోవిందు, ఎస్ రాము,ఎస్ సంతోష్,ఎస్ కిషన్,ఎస్ గోపాల్ వార్డు నెంబర్,వి కృష్ణ కుమార్,కే కిషన్,ఎస్ రమేష్ ఎం నరేష్ ఎస్ రవి,పవన్,ఎస్ లక్ష్మణ్ , ఎల్ బాబు మరియు గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలి

**బంట్వారం బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో ధర్నా**

**బంట్వారం డిప్యూటీ ఎంఆర్ఓకు వినతిపత్రం సమర్పణ**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గంచెరువు మల్లేశం**





**బంట్వారం 17 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గంచెరువు మల్లేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచిస్తూ మోసం చేస్తోందని మండిపడ్డారు. ?బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బంట్వారం బస్టాండ్ ఆవరణలో రహదారిపై భారీ రాస్తారోకో, నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక డిప్యూటీ ఎంఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ,,,,, కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వంలో పేదింటి ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి లక్షలది కుటుంబాలకు ఆసరాగా నిలిచారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుభీమాతో పాటు అనేక సంక్షేమ పథకాలకు నిధులు కోత విధిస్తూ, ఇప్పుడు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కూడా పూర్తిగా రద్దు చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించకపోతే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లపురం శ్రీనివాస్, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కాజా పాషా, నాయకులు అశోక్, శ్రీనివాస్, నర్సింలు, బల్వంత్, నరేష్, అనంతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రావిటీ కెనాల్--2 కోసం భూములు ఇచ్చిన రైతులకు ఘన సన్మానం



**కొడంగల్, ఆగస్టు 17 ప్రజా జ్యోతి:** మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల నీటిపారుదల పథకంలో భాగంగా దౌల్తాబాద్ చెరువు నుంచి కొడంగల్ లిఫ్ట్ వరకు చేపట్టనున్న గ్రావిటీ కెనాల్--2 నిర్మాణానికి కొడంగల్ మండలం, కొడంగల్ గ్రామానికి చెందిన రైతులు సహకారం అందించారు.కెనాల్ నిర్మాణం కోసం అవసరమైన మొత్తం 27 ఎకరాల 27 గుంటల భూమిని ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేకుండా అంగీకరించి, సంబంధిత పత్రాలపై సంతకాలు చేసిన రైతులను కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తాసిల్దార్ రాంబాబుల తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతులకు స్వీట్లు తినిపించి, వారి సహకారాన్ని అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా సహకరించడం అభినందనీయమని, వారి త్యాగం భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారికి తగిన నష్టపరిహారం ప్రభుత్వంచే వారికి అందేలా చూసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ కృష్ణంరాజు , కో-ఆప్షన్ మెంబర్ రమేష్ బాబు , మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్ , కార్యకర్తలు, ప్రభుత్వ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గేకు మద్దతుగా కాంగ్రెస్ ధర్నా..

**మోదీ, బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా వికారాబాద్‌లో నిరసన**



**పరిగి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం, వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారా సింగ్ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు మద్దతుగా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నా-నిరసన కార్యక్రమంలో పరిగి నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజల హక్కులు, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వానికి మద్దతు తెలుపుతూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న పరశురాం రెడ్డి, పరిగి పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు, ఏయంసి వైస్ చైర్మన్ అయ్యూబ్, కౌన్సిలర్లు యూసుఫ్, యువ నాయకులు నవాజ్, పరిగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రాములు, పరిగి పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేసినదే అసలైన సోషల్ జస్టిస్

## దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి

**హనుమకొండ :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసినదే అసలైన సోషల్ జస్టిస్ అని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను కేసీఆర్ సాకారం చేశారని, దళితబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదుకున్నారని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. బీసీ, మైనారిటీల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. తొలి డిప్యూటీ సీఎంగా దళిత నేతకు, తొలి స్పీకర్గా బీసీ నేతకు అవకాశం కల్పించడంతో పాటు అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన ఘనత కేసీఆర్దేనని తెలిపారు. అయితే రేవంత్రెడ్డి పాలనలో సోషల్ జస్టిస్ ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పరకాల పర్యటనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సీఎం పర్యటనతో పరకాలకు ఒరిగిందేమీ లేదని, రైతులకు యూరియా అందించడం, నియోజకవర్గానికి సాగునీరు తీసుకురావడం వంటి సమస్యలపై ముఖ్యమంత్రి మాట్లాడలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం తామే చేసినట్లుగా ప్రచారం చేసుకుంటోందని అన్నారు. టెక్స్టైల్ పార్కు, వంద పడకల ఆసుపత్రి వంటి అభివృద్ధి పనులను బీఆర్ఎస్ హయాంలోనే తీసుకొచ్చామని, గత మూడేళ్లలో పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంపై సీఎం రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలను చల్లా ధర్మారెడ్డి తప్పుబట్టారు. రాజకీయ విమర్శలు చేయడంలో హద్దులు పాటించాలని, కుటుంబాల జోలికి వెళ్లడం సరికాదని హితవు పలికారు. కేసీఆర్ వంద జన్మలు ఎత్తినా ఆయనను ఏమీ చేయలేరని, ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఆనవాళ్లను కూడా చెరపలేరని అన్నారు. అక్కంపేట గ్రామం ఇప్పటికీ రెవెన్యూ గ్రామంగా మారిందా లేదా అనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికార బలంతో ఏది మాట్లాడినా చెల్లుతుందనే భ్రమలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు

## అనంతపురంలో మర్డర్

అనంతపురంలోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప స్వామి ఆలయం వెనుకవైపు గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. అటుగా వెళ్తున్న స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. నాలుగో పట్టణ సీఐ మస్తాన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు, హత్యకు పాల్పడిన వ్యక్తుల ఆచూకీ కోసం విచారణ కొనసాగుతోంది.

## రోహిన్ రెడ్డి ఆద్దె ఇవ్వడం లేదు..

## తప్పుడు కేసులు పెడుతున్నాడు

**హైదరాబాద్** కాంగ్రెస్ నేత డాక్టర్ రోహిన్ రెడ్డి తమ ఆస్తిని కబ్జా చేయడమే కాకుండా తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని రాజేందర్ జైన్ అనే వ్యక్తి ఆరోపించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 44లో రోహిన్ రెడ్డి ఉంటున్న గెస్ట్ హౌస్ తన భార్య పేరుతో కొనుగోలు చేశానని.. ఈ ఇంటికి సంబంధించిన వివాదం పరిష్కరిస్తానంటూ పదేళ్ల క్రితం రోహిన్ రెడ్డి అద్దె పేరుతో దిగాడన్నారు అయితే పెద్ద చెల్లించకపోగా ఇంటిని సైతం ఆక్రమించుకున్నారని ఆరోపించారు. సోమవారం ఇంటి ముందుకు వెళ్లిన రాజేందర్ జైన్ ను పోలీసులు బలవంతంగా పోలీసు స్టేషన్ కు తరలించారు.

## నర్సింహులపేటలో ఇసుక అక్రమ రవాణా జోరు

**ర్యాంప్ నుంచి యథేచ్ఛగా ఇసుక తరలింపు**

**రామన్నగూడెం, జయపురం వైపు విచ్చలవిడిగా అక్రమ రవాణా**

**అధిక ధరలకు ఇసుక విక్రయాలు.. మాఫియా దందా సాగుతోందంటూ ఆరోపణలు**

**కళ్లముందే ఇసుక తరలుతున్నా అధికారులు పట్టించుకోరా?**

**మహబూబాబాద్ :** నర్సింహులపేట మండల కేంద్రంలోని ర్యాంప్ నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రామన్నగూడెం, జయపురం తదితర ప్రాంతాల వైపు ఇసుకను విచ్చలవిడిగా తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇసుకను అక్రమంగా తరలించడంతో పాటు అధిక ధరలకు విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు దందా సాగిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.మండల కేంద్రం పరిధిలో ఇసుక వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నప్పటికీ వాటిని అడ్డుకోవడం లేదని, కళ్లముందే అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అక్రమ ఇసుక రవాణాపై అధికారుల మౌనం వెనుక అసలు కారణమేంటన్న గుసగుసలు ప్రస్తుతం మండల కేంద్రంలో జోరుగా వినిపిస్తున్నాయి.

## ఆర్టీసీ డ్రైవర్, శ్రామిక్ ఉద్యోగాలకు

## ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్

## వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**మహబూబ్ నగర్** మహబూబ్నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని జిల్లాలకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ మరియు శ్రామిక్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రక్రియలో మహబూబ్నగర్ జిల్లా నుంచి 21 మంది, నాగర్కర్నూల్ జిల్లా నుంచి 21 మంది, వనపర్తి జిల్లా నుంచి 14 మంది, గద్వాల జిల్లా నుంచి 14 మంది, నారాయణపేట జిల్లా నుంచి 14 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 84 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నారు. వీరిలో 64 మంది డ్రైవర్ పోస్టులకు, 20 మంది శ్రామిక్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ఉన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతున్నది జిల్లా ఎస్పీ డి.జానకి, ప్రక్రియను పరిశీలించారు. అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియ పరిశీలించి, ప్రక్రియను సక్రమంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ంఖీ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, యా రుక్మిణీ భాయ్, ఖీఎలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తాండూరుకు పైలెట్ ఎంట్రీ

గులాబీ శ్రేణుల్లో జోష్..

భారీగా తరలి వచ్చిన అభిమానులు పార్టీ శ్రేణులు





**తాండూరు ఆగస్టు 17 ప్రజా జ్యోతి :-** తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఎంట్రీ ఇచ్చారు. సుదీర్ఘకాలం తర్వాత తాండూర్ కు రావడంతో తాండూరు నియోజకవర్గం లోని బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి సందడి చేశారు. మా నాయకుడు వస్తున్నాడు అంటూ అభిమానులు నాయకులతో ఏర్పాటు చేసిన గులాబి కటౌట్లు బ్యానర్లు తాండూరు పట్టణంశ్రీశీ దర్శనమిచ్చాయి. పలు మండలాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో ఏర్పాటుచేసిన గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

తాండూర్ పట్టణానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులతో కలిసి సుమారుగా నాలుగు కిలోమీటర్ల కు పైగా కాలినడకన తాండూరు పట్టణంలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. తాండూరు-- హైదరాబాద్ మార్గంలోని ఆయా గ్రామాల వద్ద రోహిత్ రెడ్డి ప్రత్యక్షతన చూసేందుకు అభిమానులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఎదురుచూశారు.ఇంటికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే ను ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## వసతి గృహాన్ని సందర్శించిన టిఆర్ఎస్ నాయకులు

విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపించడంతోనే ఇలా జరిగింది

నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తాం

తెలంగాణ రక్షణ సేన పార్టీ ఇన్చార్జి వీరమని



**తాండూరు ఆగస్టు 17 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం విజయనగర్ కాలనీలో కొనసాగుతున్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని తెలంగాణ రక్షణ సేన పార్టీ తాండూర్ ఇన్చార్జి ఏ విరమణీ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయులు, నిర్వాహకులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నారని విమర్శించారు. ఆదివారం విద్యార్థులు తోటి విద్యార్థులపై జరిగిన ఘటన బాధాకరమని గుర్తు చేశారు . గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులు తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థుల్లో ఇలాంటి ప్రతీకారా చర్యలు ఏంటని ప్రశ్నించారు. ఇక్కడి నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థుల్లో కక్షసాధింపులు పెరుగుతాయని గుర్తు చేశారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకునే స్థాయికి ఎందుకు వచ్చింది అని ప్రశ్నించారు. స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులతో చనువుగా ఉండి స్నేహపూరితమైన వాతావరణం కొనసాగేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు. యాదయ్య,అశోక్,లావణ్య,ఇందిరా ,సుగుణమ్మ తదితరులు ఉన్నారు.

## సీతారామ ప్రాజెక్టు

## పనులు నాసి రకం

**సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్ అయిన రాజీవ్ లింక్ కెనాల్ పనుల్లో బయటపడ్డ డొల్లతనం**

**చిన్న వరదకె కొట్టుకుపోయిన సైడ్ సిసి వాల్ లు,**

**కాంట్రాక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధి పై స్థానికుల ఆగ్రహం**

**జూలూరుపాడు** సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయాలనే ప్రభుత్వాల ఆశలు అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు కలిసి అడిఆశలుగా చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంని వినోభానగర్ వద్ద సీతారామ ప్రాజెక్టు నుండి రాజీవ్ లింక్ కెనాల్ పేరుతో సుమారు 100 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ కెనాల్ సీతారామ ప్రాజెక్టు నుంచి వచ్చే గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు తరలించేలా నిర్మాణం చేపట్టారని సుమారు 9 కిలోమీటర్ల మేర ఉన్న ఈ లింక్ కెనాల్ను సీతారామ ప్రాజెక్టుతో అనుసంధానం చేశారని అయితే ప్రస్తుతం కెనాల్లో నీటి ప్రవాహం కొనసాగుతున్న సమయంలో సిమెంటింగ్ పనులు దెబ్బతినడం, రక్షణ గోడలకు పగుళ్లు రావడం, కొన్ని ప్రాంతాల్లో నిర్మానం కొట్టుకుపోవడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయని అన్నారునీటి ప్రవాహం కారణంగా కెనాల్ గట్టు కోతకు గురవుతున్న పరిస్థితి కనిపిస్తుండటంతో.. ఇంత భారీ మొత్తంలో ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కెనాల్ నిర్మాణ నాణ్యతపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. చిన్నపాటి నీటి ప్రవాహానికే పరిస్థితి ఇలా ఉంటే.. భారీ వరద వస్తే కెనాల్ పరిస్థితి ఏంటి? అంటూ ఆయన ప్రశ్నించారు అదేవిధంగా మరోవైపు రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్తో పాటు సాగర్ ఆయకట్టులోని సుమారు 1.25 లక్షల ఎకరాలకు గోదావరి జలాలను అందించాలనే లక్ష్యంతో ఈ అనుసంధానం చేపట్టారని అలాంటి కీలకమైన కాలువ నిర్మాణంలో నాణ్యతపై ఆరోపణలు రావడం ఇప్పుడు చర్చనీయాంశం గా మారిందని అన్నారు స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎందుకు కాంట్రాక్టర్ పై అమిత ప్రేమ చుయిస్తున్నాడో అర్థం కావటం లేదని అన్నారు సదరు కాంట్రాక్టర్ ఏ పనిచేసిన అందులో ఏమాత్రం నాణ్యత ఉండదని అన్నారు, అలాంటి వారు పనిచేస్తుంటే అధికారులు కానీ, ప్రజాప్రతినిధి కానీ ఆ పనులను పరిశీలించి ప్రజాధనం వృధా కాకుండా చూడాల్సిన భాద్యత ఉండాలి కదా అని నరేష్ ప్రశ్నించారు. కెనాల్ నిర్మాణ పనులను ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి.. నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయాలని ఆయన కోరారు..

## కొత్తపల్లి గ్రామపంచాయతీలో చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ

చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఏం.చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల ప్రజా జ్యోతి ఆగస్టు 17 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ పాల్గొని అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ మరియు ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ ఆదేశ అనుసారంగా అర్హులైన నిరుపేదలకు చేయూత పెన్షన్ అందించాలనే లక్ష్యంతో సున్నాల మంగమ్మ దరఖాస్తును స్వీకరించి చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ సంబంధిత వివరాలను అంతర్జాలంలో నమోదు చేసేందుకు చర్యలు చేపట్టారు.పేదలు,వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులు,ఇతర అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు.అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కటికే యదిలాల్,కర్నే రాములు,కావలి కురుమూర్తి,వివో నర్సింలు,జంబుల రాఘవేందర్,ఎడ్ల ఆంజనేయులు,బుగ్గేష్, ఎడ్ల వెంకటయ్య,కర్నే సాయన్న మరియు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## లీజులు లేకుండానేఅక్రమంగా గనులు తవ్వకాలు

ఎక్మాయిగుట్ట సర్వే నంబర్ 147లో యథేచ్ఛగా తవ్వకాలు

ప్రభుత్వ ఆదాయానికి గండి.. పట్టించుకోని శాఖాధికారులు







**బషీరాబాద్, ఆగస్టు 17, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామ పరిధిలోని గుట్ట ప్రాంతంలో సర్వే నంబర్ 147లో 243 ఎకరాలు కలదు ఆ ప్రాంతంలో అక్రమంగా గనుల తవ్వకాలు జరుగుతున్నాయి.ఎలాంటి లీజులు లేకుండానే యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నారని దోచుకున్న కాడికి దోచుకొను డే అన్నట్టుగా తవ్వకాలు సాగుతున్నాయి అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ తవ్వకాల కారణంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతున్నప్పటికీ సంబంధిత శాఖాధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్వే నంబర్ 147లో జరుగుతున్న తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి, అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.

## హైకోర్టులో పిటిషన్ వేయించింది రేవంత్ రెడ్డే

డా.మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17(ప్రజా జ్యోతి):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ధారూర్ మండలంలో నిర్వహించిన ధర్నాలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గత పదేళ్లుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు ఇప్పుడు ఎందుకు ఆటంకాలు వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ వేయించి పేదల సంక్షేమ పథకాలను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని, ఇందుకు బాధ్యత వహించాల్సింది సీఎం రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగత కేసుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి న్యాయవాదులను నియమించుకుంటున్నారని, మరి పేదల సంక్షేమ పథకాల కోసం ఎందుకు బలమైన న్యాయపోరాటం చేయడం లేదని మెతుకు ఆనంద్ నిలదీశారు. పథకాలను నిలిపివేసే ప్రయత్నాలు జరిగితే పేదల తరపున బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. వెంటనే కౌంటర్ దాఖలు చేసి పథకాలను కొనసాగించేలా న్యాయపోరాటం చేయాలని, చేతకాకపోతే బీఆర్ఎస్ లీగల్ టీంకు బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు అండగా ఉన్నాయని, వాటిని కొనసాగించే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని డాక్టర్ మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు.